**Note:- Most of the following rAma dAsa saMkIrtanaM lyrics are collected from the book (rAgA and tALa were set by Sri Mamchalla Jagannatha Rao, a vINa musician. The Book was published by Andhra Pradesh Samgita Nataka Academy. Other musicians used different rAga and tALa for some of these lyrics as per their tastes (manOdharma).**

1) ఇదిగో భద్రాద్రీ గౌతమి అదిగో - ముఖారి - ఆది - తాళమ్
ప|| అదిగో భద్రాద్రీ గౌతమి ఇదిగో చూడండి ||అదిగో||
చ|| ముదముతొ సీతా ముదిత లక్ష్మణులు | కదిసి కొలువగా కలడదె రఘుపతి ||అదిగో||
చ|| చారు స్వర్ణ ప్రాకార గోపుర | ద్వారములతో సుందరమై యుండేది ||అదిగో||
చ|| అనుపమానమై అతిసుందామై | దనరు చక్రమది ధగ ధగ మెరెసెడి ||దదిగో||
చ|| కలియుగమధ్దున నిల వైకుంఠము | నలరుచునున్నది నయముగ మ్రొక్కెడి ||దదిగో||
చ|| పొన్నల పొగడల పూపొదరిండ్లతో | చెన్ను మీరగను చెలగుచున్నది||అదిగో||
చ|| శ్రీకరముగ శ్రీరామదాసుని | ప్రాకటముగ బ్రోచే ప్రభు వాసము ||అదిగో||

2) తారక మంత్రము కోరిన దొరికెను - ధన్యాసి - ఆది - తాళమ్
ప|| తారక మంత్రము కోరిన దొరికెను | ధన్యుడనైతిని ఓరన్నా ||తారక||
అప|| మీరిన కాలుని దూతల పాలిటి | మృత్యువుయని మది నమ్ముకయన్న ||తారక||
చ|| మచ్చికతో నితరాంతరమ్ముల | మాయలలో పడబోకన్నా |
హెచ్చుగ నూట యెనిమిది తిరుపతు- |లెలమి తిరుగ పనిలేదన్నా ||తారక||
చ|| ముచ్చటగా తా పుణ్యనదులలో | మునుగుట పని ఏమిటికన్నా |
వచ్చెడి పరువపు దినములలో | సుడి పడుటలు మానకయున్న ||తారక||
చ|| ఎన్ని జన్మముల ఎరుకతో జూచినను | ఏకో నారాయణుడన్న |
అన్ని రూపులై యున్న పరాత్పరు- | నా మహాత్ముని కథ విన్నా ||తారక||
చ|| ఎన్ని జన్మముల ఎరుకతో చేసిన | పాపము యీ- జన్మముతో విడునన్నా |
అన్నిటి కిది కడసారి జన్మము | సత్యంబిక పుట్టుట సున్నా ||తారక||
చ|| నిర్మల అంతర్లక్ష్య భావమున | నిత్యానందముతో నున్న |
కర్మంబులు విడి మోక్ష పధ్ధతిని | కన్నులనే జూచుచునున్న ||
చ|| ధర్మము తప్పక భద్రాద్రీశుని | తన మదిలో నమ్మకయున్న |
మర్మము తెలిసిన రామదాసుని హృ- | న్మందిరమున నే యున్నా ||

3) పలుకే బంగారమాయెనా కోదండపాణి - ఆనందభైరవి - ఆది - తాళమ్
ప|| పలుకే బంగారమాయెనా కోదండపాణి ||పలుకే||
చ|| పలుకే బంగారమాయెనా పిలిచిన పలుకవేమి |
కలలో నీ నామస్మరణ మరవ చక్కనిసామి ||పలుకే||
చ|| ఇరువుగ ఇసుకలోన పొరలిన యుడుత భక్తికి |
కరుణించి బ్రోచితివని నెర నమ్మితిని తండ్రి ||పలుకే||
చ|| రాతి నాతిగ జేసి భూతలమందున ప్ర- |
ఖ్యాతి జెందితివని ప్రీతితో నమ్మితి తండ్రి ||పలుకే||
చ|| ఎంత వేడిన గాని సుంతైన దయ రాదు |
పంతము సేయ నే నెంతటి వాడను తండ్రి ||పలుకే||
చ|| శరణాగత త్రాణ బిరుదాంకితుడవు గాద |
కరుణించు భద్రాచల వర రామదాస పోష ||పలుకే||

4) ఏతీరుగ నను దయ జూచెదవో - నాదనామక్రియ - ఆది - తాళమ్
ప|| ఏతీరుగ నను దయ జూచెదవో ఇన వంశోత్తమ రామా |
నాతరమా భవ సాగర మీదను నళినదళేక్షణ రామా ||ఏతీరుగ||

చ॥ శ్రీరఘునందన సీతారమణా శ్రితజన పోషక రామా।
కారుణ్యాలయ భక్త వరద నిన్ను కన్నది కానుపు రామా ॥ఏతీరుగ॥
చ॥ మురిపెముతో నా స్వామివి నీవని ముందుగ తెల్పితి రామా।
మరవక యిక నభిమానముంచు నీమరుగుజొచ్చితిని రామా ॥ఏతీరుగ॥
చ॥ కౄర కర్మములు నేరక చేసితి నేరము లెంచకు రామా।
దారిద్ర్యము పరిహారము సేయవె దైవ శిఖామణి రామా ॥ఏతీరుగ॥
చ॥ గురుడవు నామది దైవము నీవని గురుశాస్త్రంబులు రామా।
గురుదైవంబని యెరుగక తిరిగెడు కౄరుడనైతిని రామా ॥ఏతీరుగ॥
చ॥ నిండితి వీ వఖిలాండకోటి బ్రహ్మాండములందున రామా।
నిండుగ మది నీ నామము దలచిన నిత్యానందము రామా ॥ఏతీరుగ॥
చ॥ వాసవ కమల భవా సురవందిత వారధి బంధన రామా।
భాసురవర సద్గుణములు గల్గిన భద్రాద్రీశ్వర రామా ॥ఏతీరుగ॥
చ॥ వాసవనుత రామదాస పోషక వందనమయోధ్య రామా।
దాసార్చిత మాకభయ మొసంగవె దాశరథీ రఘు రామా ॥ఏతీరుగ॥

5) పాహి రామప్రభో - మధ్యమావతి - ఝంప - తాళమ్

ప॥ పాహి రామప్రభో పాహి రామప్రభో। పాహి భద్రాద్రివైదేహి రామ ప్రభో ॥పాహి॥
చ॥ శ్రీమన్ మహాగుణ స్తోమాభి రామ మీ-। నామకీర్తనలు వర్ణింతు రామ ప్రభో ॥పాహి॥
చ॥ సుందరాకార హృన్మందిరోద్ధార సీ-। తేందిరా సంయుతానంద రామ ప్రభో ॥పాహి॥
చ॥ ఇందిరా హృదయారవిందదాదీ రూపా। సుందరాకార ఆనంద రామప్రభో ॥పాహి॥
చ॥ ఎందునే జూడ మీ సుందరాననము। కందునో కన్ను లింపొంద రామ ప్రభో ॥పాహి॥
చ॥ పుణ్యచారిత్ర లావణ్య కారుణ్య గాం-। భీర్య దాక్షిణ్య శ్రీ రామచంద్ర ప్రభో ॥పాహి॥
చ॥ కందర్ప జనక నాయందు రంజిల్లు సదా-। నందుడవై పూజలందు రామప్రభో ॥పాహి॥
చ॥ ఇంపుగా చెవులకు విందుగా నీకథలు। కందుగా మిమ్ము సొంపొంద రామప్రభో ॥పాహి॥
చ॥ వందనము చేసి మునులందరు ఘనులైరి। విందవైనట్టి గోవింద రామప్రభో ॥పాహి॥
చ॥ బృందారకాది సద్బృందార్చితావతారార-। విందముని సందర్శితానంద రామప్రభో ॥పాహి॥
చ॥ తల్లి నీవె మాతండ్రి నీవె మా-। ధాతవు నీవె మాభ్రాత రామప్రభో ॥పాహి॥
చ॥ పలవాధరలైన గొల్లభామల గూడి। యుల్ల మలరంగ రంజిల్లు రామప్రభో ॥పాహి॥
చ॥ కొల్లలుగ నీమాయ వెల్లివిరియగ జేయ। సల్లాపమున క్రీడ సల్పు రామప్రభో ॥పాహి॥
చ॥ తమ్ముడను నీవు పార్శ్వమ్ములం జేరి వి-। ల్లమ్ము లెక్కిడి నిల్చుటిమ్ము రామప్రభో ॥పాహి॥
చ॥ క్రమ్ముకొని శాత్రవులు హుమ్మనుచు వచ్చెదరు। ఇమ్మైన బాణమ్ము లిమ్ము రామప్రభో ॥పాహి॥
చ॥ రమ్ము నాకభయమ్ము యిమ్ము నీ పాదముల్। నమ్మినానయ్య శ్రీరామచంద్ర ప్రభో ॥పాహి॥
చ॥ కంటి మీ శంఖమ్ము గంటిమీ చక్రమ్ము। కంటి మీ పాదముల్ గంటి రామప్రభో ॥పాహి॥
చ॥ వింటి మహిమ వెన్నంటి తమ్ముడు నీవు। జంట జాగేల శ్రీ రామచంద్రప్రభో ॥పాహి॥
చ॥ మేము నీవారమై నాము రక్షింపు మ-। న్నాము జాగేల శ్రీ రామచంద్రప్రభో ॥పాహి॥
చ॥ నా మనోవీధిని ప్రేమతోనుండు మీ। భూమిజా సహిత జయ రామచంద్రప్రభో ॥పాహి॥
చ॥ మీ మహత్త్వమ్ము విన మనమందు ప్రేమ। వేమరున్ బుట్టు శ్రీరామచంద్రప్రభో ॥పాహి॥
చ॥ శ్యామసుందర కోమలం జానకీ మనః। కాముకత్వం భజే రామచంద్రప్రభో ॥పాహి॥
చ॥ కామితార్థములిచ్చు నీ మహత్వము విన్న। నా మొరాలించు నా స్వామి రామప్రభో ॥పాహి॥
చ॥ కామిత ప్రభుడవై ప్రేమతో రక్షించు। స్వామి సాకేతపురి రామచంద్రప్రభో॥పాహి॥
చ॥ అన్న రావన్న నీకన్న నామీద నెన-। రున్న వారేరి నా యన్న రామప్రభో ॥పాహి॥
చ॥ నిన్నెగాకను మరే యన్యుల కానన్। కన్న తండ్రివిగ నాయన్న రామప్రభో ॥పాహి॥
చ॥ వెన్న దొంగిలి తిన్న చిన్ని కృష్ణమ్మ ని-। న్నెన్నగా వశమె రావన్న రామప్రభో ॥పాహి॥
చ॥ ఎన్నెన్నొ జన్మముల నెత్తజాలను ఇక। నిన్నె నెమ్మదిని వర్ణింతు రామప్రభో ॥పాహి॥

చ॥ ఎన్ని విధములనైన నిన్నే నమ్మిన వాని। మన్నించి దయచేయుమన్న రామప్రభో ॥పాహి॥
చ॥ పన్నగాధిపశాయి భావనా తీత ఆ-। పన్న నామనవి వినవన్న రామప్రభో ॥పాహి॥
చ॥ మేటివాక్యంబు నీసాటి దైవంబు ము-। మ్మాటికిని భువిలేదు మేటి రామప్రభో ॥పాహి॥
చ॥ పాడుదును మిమ్ము కొనియాడుదును మోదమున। వేడుచున్నాను కాపాడు రామప్రభో ॥పాహి॥
చ॥ వేడుకోగానె నీజోడుకాడును నీవు। కూడి రావయ్య నాతోడ రామప్రభో ॥పాహి॥
చ॥ నేడు నాకోర్కెలీడేరగా జేసి కా-। పాడరా కరినేలు జాడ రామప్రభో ॥పాహి॥
చ॥ మూడు మూర్తుల కాత్మమూలమై చెన్నొంందు। వాడవని శృతులు నిన్నాడు రామప్రభో ॥పాహి॥
చ॥ చూడుమీ భక్తులను కూడుమీ రిపులగో-। రాడు మీ నల్ల గోవింద రామ ప్రభో ॥పాహి॥
చ॥ పుండరీకాక్ష మార్తాండ వంశోద్భ వా-। ఖండలస్తుత్య కోదండ రామప్రభో ॥పాహి॥
చ॥ కుండలీశయన భూమండలోద్ధరణ పా-। షండ జనహరణ కోదండ రామప్రభో ॥పాహి॥
చ॥ నిండు దయతోడ నాయండ బాయకను నీ-। వుండి కాపాడు కోదండ రామప్రభో ॥పాహి॥
చ॥ జాత కౌతూహలంచక్షు కృత్యారమాం। పూత సీతాపతే దాత రామప్రభో ॥పాహి॥
చ॥ పాతకులలో మొదటి పాతకుడ నావంటి। పాతకుని గాచుటేఖ్యాతి రామప్రభో ॥పాహి॥
చ॥ భూతనాథుని విల్లు ఖ్యాతిగా ఖండించి। సీత గైకొన్న విఖ్యాత రామప్రభో ॥పాహి॥
చ॥ పూతనా కల్మషోద్ధూతపెన్ శత్రు సం-। హార శ్రీ సీతాసమేత రామప్రభో ॥పాహి॥
చ॥ జాతి నీతులు లేక భూతలంబున తిరుగు। ఘాతకుల పరిమార్చు నేత రామప్రభో ॥పాహి॥
చ॥ ఎపుడును కంటికి రెప్పవలె కాచి న-। న్నొప్పగా కావుమాయప్ప రామప్రభో ॥పాహి॥
చ॥ ఏదయా నీదయా ఓ దయాంబోనిధీ। యాదిలేదయ్య నామీద రామప్రభో ॥పాహి॥
చ॥ ఘోరరాక్షస గర్వహార విశ్వంభరో-। ద్ధార గుణసాంద్ర విస్తార రామప్రభో ॥పాహి॥
చ॥ మోదమున నీవు నన్నాదుకోవయ్య గో-। దావరీతీర భద్రాద్రి రామప్రభో ॥పాహి॥
చ॥ నీదు బాణంబులను నాదు శత్రుల బట్టి। బాధింపకున్నావదేమి రామప్రభో ॥పాహి॥
చ॥ ఆదిమధ్యాంత బహిరాంత్ముడవనుచు। వాదింతు నే జగన్నాథ రామప్రభో ॥పాహి॥
చ॥ చాలదేమి పదాబ్జములసాటి యీ పదు-। నాల్గు లోకంబులగూడి రామప్రభో ॥పాహి॥
చ॥ ఏల యీలాగు జాగేల చేసెదవు మ-। మ్మేలుకోవయ్య మాపాలి రామప్రభో ॥పాహి॥
చ॥ పాలువెన్నలు మ్రుచ్చలించితివని యశోద।రోటగట్టిన మాయ చాలు రామప్రభో ॥పాహి॥
చ॥ కొల్లలుగ వ్రేపల్లె పల్లవాధరులతో। నల్లి బిల్లి గను రంజిల్ల రామప్రభో ॥పాహి॥
చ॥ వాలి నొక్కమ్మునన్ కూలవేసిన శౌర్య-। శాలియౌ నిను తలతు రామప్రభో ॥పాహి॥
చ॥ సాలభంజికల నిర్మూలనము సేయగా। జాలితివి గోపాలబాల రామప్రభో ॥పాహి॥
చ॥ తాళవృక్షము లొక్కకోల ధరకూలగా। లీలసేసిన బాహుశాలి రామప్రభో ॥పాహి॥
చ॥ వినవయ్య మనవి గైకొనవయ్య తప్పులన్। గనకయ్య సమ్మతి న్గొనుదు రామప్రభో ॥పాహి॥
చ॥ దానధర్మంబులన్ జపతపములు నిదు। నామకీర్తనకు సరిరావు రామప్రభో ॥పాహి॥
చ॥ మానాభిమానములు మహిని నీవై యుండ। మాకేల మదిని ఈ చింత రామప్రభో ॥పాహి॥
చ॥ జ్ఞానయోగాభ్యాస మందు నుండెడివారి-। కానందమయుడవై నావు రామప్రభో ॥పాహి॥
చ॥ భానువంశమందు మానవాధిపుడవై। దానవుల పరిమార్చినావు రామప్రభో ॥పాహి॥
చ॥ అణు రేణు పరిపూర్ణుడౌ హృదయవాస నా-। మనవి విను దేవకీతనయ రామప్రభో ॥పాహి॥
చ॥ మాన్యమై ఆశ్రిత వదాన్యమై సుజన స-। న్మాన్యమై వెలగు మూర్ధన్య రామప్రభో ॥పాహి॥
చ॥ నిత్యమై సత్యమై నిర్మలంబై మహిని। దివ్య వంశోత్తంస మైన రామప్రభో ॥పాహి॥
చ॥ సేవ్యమై మీ పదద్భావ్యమై సజ్జన-। శ్రావ్యమైయుండునో దివ్య రామప్రభో ॥పాహి॥
చ॥ గట్టిగా నీవునన్ పట్టుగా విహితమౌ। దట్టుగా మమ్ము చేపట్టు రామప్రభో ॥పాహి॥
చ॥ దిట్టయగు తాటకిని గొట్ట వేగమె గాధి। పట్టి యాగము గాచినట్టి రామప్రభో ॥పాహి॥
చ॥ చుట్టుకొని కాళింగు డట్టహాసము చేయ। పట్టుకొని తలనెక్కినట్టి రామప్రభో ॥పాహి॥
చ॥ సంతతము నన్ను రక్షించువని నమ్మి మి-। మ్మెంతురా జానకీ కాంత రామప్రభో ॥పాహి॥
చ॥ వింతగాదయ్య నేనింత నాడినది నా-। పంతమున మిమ్ము బాధింతు రామప్రభో ॥పాహి॥

చ॥ శాంతమూర్తివి రమాకాంతుడవని చాల । సంతసంబున నిన్ను నెంతు రామప్రభో ॥పాహి॥
చ॥ అక్షయంబైన నీకుక్షిలో లోకముల । రక్షించితివి లక్ష్మివక్ష రామప్రభో ॥పాహి॥
చ॥ దంతివత్సల భక్త చింతామణి విశ్వ- । మంతయును నీవు రక్షించు రామప్రభో ॥పాహి॥
చ॥ పక్షివాహన శత్రు నిక్షేపణ నన్ను । రక్షించు మోక్షప్రదాత రామప్రభో ॥పాహి॥
చ॥ రక్షకుడవై జగద్రక్షణము చేయగా । రాక్షసుల శిక్షించినావు రామప్రభో ॥పాహి॥
చ॥ లక్ష్మీ కటాక్షవీక్షణధార వృష్టి మా- । కక్షయముగ కటాక్షించు రామప్రభో ॥పాహి॥
చ॥ రావయా అభయంబు లీవయా నాస్వామి । నీవయా గతి దేవరాయ రామప్రభో ॥పాహి॥
చ॥ కావుకావుమటంచు కాకాసురుడు గాగ । కాచి రక్షించినావయ్య రామప్రభో ॥పాహి॥
చ॥ దేవదేవోత్తమా దేవేంద్ర సన్నుతా । కావవే నన్ను శ్రీరామచంద్రప్రభో ॥పాహి ॥
చ॥ భావజ జనక నాబాధలన్నియు మాన్పి । యే విధంబుననైన నేమి రామప్రభో ॥పాహి॥
చ॥ శ్రీవైష్ణవులపాలి చింతామణివి చాల । సేవగైకొని కరుణ చేయు రామప్రభో ॥పాహి॥
చ॥ భావమున మిము భక్తిసేవించు జనులకు । కైవల్యమొసగు శ్రీరామచంద్రప్రభో ॥పాహి॥
చ॥ గోపాలురనుగూడి యావులను మేపి । ఆపదోద్ధారకుడవైన రామప్రభో ॥పాహి॥
చ॥ నాపాలి శ్రీరామ భూపాలకా నను । కాపాడరావ గోపాల రామప్రభో ॥పాహి॥
చ॥ సారమౌ శౌర్య విస్తారమౌ సుందరా- । కార సద్భక్తమందార రామప్రభో ॥పాహి॥
చ॥ శరణాగతత్రాణ బిరుదాంకితంబైన । వరము నాకొసగు యేమరక రామప్రభో ॥పాహి॥
చ॥ శ్రీరామ రామేతి శ్రేష్ఠమంత్రము సారె- । సారెకును వింతగా జదువ రామప్రభో ॥పాహి॥
చ॥ శ్రీరామ నీ నామ చింతనామృతపాన- । సారమే నాదు మదిగోరు రామప్రభో ॥పాహి॥
చ॥ చేరి మీ పాదపద్మారాధనము చేయ । కోరినానయ్య శ్రీరామచంద్రప్రభో ॥పాహి॥
చ॥ ఘోర రాక్షస గర్వహారి విశ్వంభరా । భూరి గుణ సాంద్ర విస్తార రామప్రభో ॥పాహి॥
చ॥ మారీచ మాయానివార శరసంధాన । ధారుణీ తనయా విహార రామప్రభో ॥పాహి॥
చ॥ పర వాసుదేవ అక్షయపాత్రమొసగి న- । న్నరసి పోషింప గదవయ్య రామప్రభో ॥పాహి॥
చ॥ పరధనంబును పరస్త్రీల నపేక్షించు । నరునకబ్బునే మోక్షమరయ రామప్రభో ॥పాహి॥
చ॥ కామాది దుర్గుణ స్తోమంబులుండ మీ- । నామామృతమె దిక్కు రామచంద్రప్రభో ॥పాహి॥
చ॥ దుష్టులగు దానవుల నష్టంబు చేయగా పుట్టితివి కౌసల్యపట్టి రామప్రభో ॥పాహి॥
చ॥ కష్టపడలేనయ్య పట్టాభిరామ నా- । కిష్ట సంపదలిచ్చి యేలు రామప్రభో ॥పాహి॥
చ॥ కేశవాయనిన భవపాశముల్దొలగు స- । ర్వేశకోటి శశిప్రకాశ రామప్రభో ॥పాహి॥
చ॥ నారాయణా నీదు నామామృతంబెపుడు । పారాయణముచేతు నేను రామప్రభో ॥పాహి॥
చ॥ మాధవా యనియు సమ్మోదమున మిమ్ము గొల్తు । సాధు సజ్జన దయాంబోధి రామప్రభో ॥పాహి॥
చ॥ గోవింద గోవింద గోపాలకృష్ణ యని । గొపకులు కొనియాడు గోపరామప్రభో ॥పాహి॥
చ॥ విష్ణు నాసర్వవర్ధిష్ణు నాతత్త్వభూ- । యిష్ణు నానిర్మితం కృష్ణ రామప్రభో ॥పాహి॥
చ॥ శ్రీధరా శ్రీకరా శ్రీనారసింహ గం- । గాధర స్తోత్ర యానంద రామప్రభో ॥పాహి॥
చ॥ మత్స్యమై జలధిలోజొచ్చి సోమద్రుంచి । తెచ్చి వేదము లజునికిస్తి రామప్రభో ॥పాహి॥
చ॥ కూర్మరూపము నొంది కొండమూపునదాల్చి । కూర్మితో నమృతముగూర్చి రామప్రభో ॥పాహి॥
చ॥ వరాహరూపమున వసుధగొమ్మున నెత్తి । సురల రక్షించు డాశరథి రామప్రభో ॥పాహి॥
చ॥ శరణన్న బ్రహ్లాదు కరుణించి రక్షింప । నరసింహమూర్తివైనట్టి రామప్రభో ॥పాహి॥
చ॥ వామనత్వమున భూదాన మడిగియు బలిని । భూమిక్రింద నడచి పొల్చు రామప్రభో ॥
చ॥ పరశురాముడనంగ నరపాలకుల నెల్ల । నరసిపొరిగొన్న దాశరథి రామప్రభో ॥పాహి॥
చ॥ శ్రీరామమూర్తివై యా రావణుని తలల్ । ధారుణిన్ పడగూల్చినావు రామప్రభో ॥పాహి॥
చ॥ హలధరుడవై ధరాస్థలితపాలకుల నెల్ల । బొరిపుచ్చి వెలుగు మాపాలి రామప్రభో ॥పాహి॥
చ॥ సిద్ధ సన్నుత మనోబద్ధుండవై నీవు । బౌద్ధుండవైతి ప్రబుద్ధ రామప్రభో ॥పాహి॥
చ॥ కలికి రూపముదాల్చి కలియుగంబున నీవు । వెలసితివి భద్రాద్రినిలయ రామప్రభో ॥పాహి॥
చ॥ అవ్యయుడవైన నీ యవతారముల జూచి । దివ్యులైనారు మునులయ్య రామప్రభో ॥పాహి॥

చ॥ శ్రీరామనామ మే వేళ స్మరియింతు। స్వామిదయచేయు సంపదను రామప్రభో ॥పాహి॥
చ॥ అప్ప శేషశయన యెప్పుడు నిన్నుమరువ। నొప్పుగా బ్రోవు వరదప్ప రామప్రభో ॥పాహి॥
చ॥ తెప్పరంబులు దీర్చి యిప్పు డేమరక నన్। ద్రిప్పుపెట్టక చేపట్టు రామప్రభో ॥పాహి॥
చ॥ పట్టాభిరామ నీపాదపద్మాశ్రయుల। పాలింపుమా భద్రశైల రామప్రభో ॥పాహి॥
చ॥ పట్టాభిరామ నిను ప్రభుడవని నమ్మితిని। కష్టపెట్టకుమ చేపట్టు రామప్రభో ॥పాహి॥

6) రామచంద్రులు నాపై - అసావేరి - త్రిపుట - తాళమ్

ప॥ రామచంద్రులు నాపై చలము చేసినారు।
సీతమ్మ చెప్పవమ్మ నీవైన సీతమ్మ చెప్పవమ్మ ॥రామ॥
చ॥ కట కట వినడేమి జేయుదు కఠిన చిత్తుని మనసు కరుగదు।
కర్మములు ఎటులుండునో గదా ధర్మమే నీకుండునమ్మ ॥
చ॥ దినదినము మీ చుట్టు దీనతతో తిరుగ దిక్కెవ్వరో యమ్మ।
దీనపోషకు డనుచు వేడితి దిక్కులన్నియు ప్రకటమాయేను।
ఒక్కమాటైన అనడు ఎక్కువేమని తలతునమ్మ ॥రామ॥
చ॥ కౌసల్య తనయుడు కపటము చేసినాడు కారణ మేముండెనో।
కన్నడ చేసెదవా నీకన్నుల వైభవముతోడ।
విన్నవింప గదవమ్మా నీకన్న దిక్కెవరో యమ్మ ॥రామ॥
చ॥ దశరథాత్మజుడెంతో దయశాలి యనుకొంటి ధర్మహీనుడే ఓ యమ్మ।
దాసజనులకు దాత యితడట వాసిగ భద్రగిరీశుడట।
రామదాసుని ఏల రాడట రవికులాంబుధి సోముడితడట ॥రామ॥

7) నను బ్రోవమని చెప్పవే - కల్యాణి - త్రిపుట - తాళమ్

ప॥ నను బ్రోవమని చెప్పవే సీతమ్మ తల్లి ॥నను॥
చ॥ నను బ్రోవమని చెప్పు నారీ శిరోమణి। జనకుని కూతురా జనని జానకమ్మా ॥నను॥
చ॥ ప్రక్కను చేరి చెక్కిలి నొక్కుచు। చక్కగ మరుకేళి సొక్కిచుండెడి వేళ ॥నను॥
చ॥ ఏకాంతరంగుడు శ్రీకాంత నినుగూడి। ఏకాంతమున నేక శయ్య నున్నవేళ ॥నను॥
చ॥ అద్రిజ వినుతుడు భద్రగిరీశుడు। నిద్రమేల్కొను వేళ నెలతరో బోధించి ॥నను॥

8) ఇక్ష్వాకు కుల తిలక ఇకనైన పలుకవే కాంభోజి త్రిపుట - తాళమ్

ప॥ ఇక్ష్వాకు కుల తిలక ఇకనైన పలుకవే రామచంద్రా నన్ను।
రక్షింపకున్నను రక్షకులెవరింక రామచంద్రా ॥
చ॥ చుట్టు ప్రాకారములు సొంపుగచేయిస్తి రామచంద్రా।
ఆ ప్రాకారమునకు పట్టె పదివేలు వరహాలు రామచంద్రా ॥
చ॥ గోపుర మంటపాలు కుదురుగ కట్టిస్తి రామచంద్రా నను।
క్రొత్తగ చూడక నిత్తరి బ్రోవుము రామచంద్రా ॥
చ॥ భరతునకు చేయిస్తి పచ్చల పతకము రామచంద్రా।
ఆ పతకమునకు పట్టె పదివేల వరహాలు రామచంద్రా ॥
చ॥ శత్రుఘ్ననకు నేను చేయిస్తి మొలత్రాడు రామచంద్రా।
ఆ మొలత్రాటికి పట్టె మొహరీలు పదివేలు రామచంద్రా ॥
చ॥ లక్ష్మణునకు చేయిస్తి ముత్యాల పతకము రామచంద్రా।
ఆ పతకమునకు పట్టె పదివేల వరహాలు రామచంద్రా ॥
చ॥ సీతమ్మకు చేయిస్తి చింతాకు పతకము రామచంద్రా।
ఆ పతకమునకు పట్టె పదివేల వరహాలు రామచంద్రా ॥
చ॥ వాహనములు మీకు వరుసతో చేసితి రామచంద్రా జగ-।
న్మోహన సంకెళ్ళు వేసిరి కాళ్ళకు రామచంద్రా ॥
చ॥ కలికితురాయి నీకు పొలుపుగ చేయిస్తి రామచంద్రా।

నీవు కులుకుచు తిరిగెదవు ఎవరబ్బ సొమ్మని రామచంద్రా ॥
చ॥ మీ తండ్రి దశరథ మహారాజు పెట్టేనా రామచంద్రా ।
లేక మీ మామ ఆ జనక మహారాజు పంపేనా రామచంద్రా ॥
చ॥ అబ్బా తిట్టితినని ఆయాసపడవద్దు రామచంద్రా ।
ఈ దెబ్బల కోర్వక అబ్బా తిట్టితినయ్యా రామచంద్రా ॥
చ॥ సర్కారు పైకము తృణముగ నెంచకు రామచంద్రా ।
దెబ్బల కోర్వను అప్పుతీర్పుమయ్య రామచంద్రా ॥
చ॥ ఏటికి చల్లిన నీళ్ళాయె నాబ్రతుకు రామచంద్రా ।
నేను అధములందరికంటె అన్యాయమైతిని రామచంద్రా ॥
చ॥ కౌసల్య పుత్రుడు దాశరథి తనయుడు రామచంద్రా ।
కావు క్షేమముగ భద్రాద్రి నెలకొన్న శ్రీరామచంద్రా ॥
చ॥ భక్తులందరిని పరిపాలించెడి శ్రీరామచంద్రా ।
నీవు క్షేమముగ రామదాసుని నేలుము ॥

9) అయ్యయ్యో నేడెల్ల ఈజీవునకు సుఖ - వరాళి - ఆది

ప॥ అయ్యయ్యో నేడెల్ల ఈజీవునకు సుఖ-।మెయ్యెడ లేదుగదా రామయ్య ॥
అప॥ చయ్యన రఘుకుల సార్వభౌమా ఏ-। చందాన బ్రోచెదవో రామయ్య ॥
చ॥ వనజ నాభునిమాయ తెలియకనే నెట్టి । వగలబొందుచుంటిగా కొన్నాళ్ళు ॥
చ॥ మునుపుచేసిన పుణ్య పాప సంఘములచే । మునిగి తేలుచుంటిగా కొన్నాళ్ళు ॥
చ॥ ఎనుబది నాలుగు లక్షల యోనులందెల్ల । వేసరక పుటితిగా కొన్నాళ్ళు ॥
చ॥ అయ్య ఆలంబనము లేక నాకాశమున । నలసట నొందితిగా కొన్నాళ్ళు ॥
చ॥ మేను తెలియగలేక మిన్నులోపల చిక్కి । మినుకుగ నుంటినిగదా కొన్నాళ్ళు ॥
చ॥ ఈలాగు వచ్చి మేఘ మధ్యమునందు । నిడుమల బడుచుంటిగా కొన్నాళ్ళు ॥
చ॥ జాలినొంద సూర్య కిరణములో జొచ్చి । చలనము నొందితిగదా కొన్నాళ్ళు ॥
చ॥ వర్షములో జిక్కి వసుమతి మీదను । వర్తించుచుంటి గదా కొన్నాళ్ళు ॥
చ॥ వరుస శేషసస్య గతమైన ధాన్యముల । వదలి వర్తించి గదా కొన్నాళ్ళు ॥
చ॥ పురుషు డారగించు నన్నముతోనె । నట్టు జేరియుంటిగా కొన్నాళ్ళు ॥
చ॥ వరనరుని రేతస్సు వల్ల నారీగర్భ । నరమున బడియుంటిగా కొన్నాళ్ళు ॥
చ॥ ఆ త్రిపుడు తిత్తి లో పది నెలలు । ప్రవర్తించుటినిగా కొన్నాళ్ళు ॥
చ॥ అప్పుడు మాతల్లి యుప్పుపులుసు దిన । నంగలార్చుచుంటి గదా కొన్నాళ్ళు ॥
చ॥ ఎపుడు నిందుండి బయలు వెళ్ళుదునని । ఎదురు చూచుచుంటిగదా కొన్నాళ్ళు ॥
చ॥ చెప్పరానియట్టి ద్వారములోను పడి । జననమొందితిని గదా రామయ్య ॥
చ॥ పొరలు దుర్గంధపు పొత్తిళ్ళలో నలిగి । వరలుచునుంటిగదా కొన్నాళ్ళు ॥
చ॥ పెరుగుచు బాల్యాద్వస్థల కొన్ని దినములు । పరుగులాడుచునుంటిగా కొన్నాళ్ళు ॥
చ॥ లేతతరుణులతో కూడి మదమత్సరంబులు । తన్నెరుగ లేనైతినిగదా కొన్నాళ్ళు ॥
చ॥ తరువాత దార పుత్రాది మోహముల । తగిలి వర్తింపగదా ఓ రామ ॥
చ॥ తెల్ల తెల్లనైన దంతములూడి వణకుచు । తడబడుచుంటిగదా కొన్నాళ్ళు ॥
చ॥ బలముతీరి కండ్లు పొరలుగన్న పరుల । బ్రతిమాలుచుంటి గదా కొన్నాళ్ళు ॥
చ॥ అంతట మృతినొంది యలయుచు యమునిచే । బాధబొందితి గదా కొన్నాళ్ళు ॥
చ॥ ఎంతగా నీరీతి పుట్టుచు గిట్టుచు । వేదనబడుచుంటిగా కొన్నాళ్ళు ॥
చ॥ కంజ జనక భద్రాచలపతివగు నిన్ను । గనలేక దిరిగితిగదా కొన్నాళ్ళు ॥
చ॥ వింతగ నే రామ దాసుడనైతిని । యింకెట్లు బ్రోచెదవో ఓ రామ ॥

10) తక్కువేమి మనకు రాముండొక్కడుండు - సౌరాష్ట్ర - ఆది - తాళమ్

ప॥ తక్కువేమి మనకు రాముండొక్కడుండు వరకు ॥

చ॥ ప్రక్క తోడుగా భగవంతుడు తన। చక్రధారియై చెంతనె యుండగ॥
చ॥ మ్రుచ్చు సోమకుని జంపిన యా-। మత్స్యమూర్తి మన నడుమ నుండగ॥
చ॥ సురల కొరకు మందరగిరి మోసిన। కూర్మావతారుని కృపమనకుండగ॥
చ॥ దురాత్ముడౌ హిరణ్యాక్షు ద్రుంచిన। వరాహమూర్తి మనవాడై యుండగ॥
చ॥ భూమి స్వర్గమును పొందుగ గొలిచిన। వామనుండు మన వాడై యుండగ॥
చ॥ ధరలో క్షత్రియులను దండించిన। పరశురాముని దయ మనకుండగ॥
చ॥ దశ గ్రీవు మును దండించిన ఆ। దశరథ రాముని దయ మన కుండగ॥
చ॥ ఇలలో యదుకులమున నుదయించిన। బలరాముడు మన బలమై యుండగ॥
చ॥ దుష్ట కంసుని ద్రుంచినట్టి శ్రీ। కృష్ణుడు మనపై కృపతో నుండగ॥
చ॥ కలియుగాంత్యమున కలిగిన దైవము। కలికిమూర్తి మము గాచుచు నుండగ॥
చ॥ నారాయణదాసుని గాచిన శ్రీమన్-। నారాయణు నెర నమ్మి యుండగ॥
చ॥ రామదాసు నిల రక్షించెదనని। ప్రేమతో పలికిన ప్రభువిట నుండగ॥

11) అంతా రామ మయం వరాళి ఆది - తాళమ్

ప॥ అంతా రామ మయం। ఈ జగమంతా రామ మయం॥
చ॥ అంతరంగమున అత్మా రాముండ-। నంత రూపమున వింతలు సలుపుగ॥
చ॥ సోమ సూర్యులును సురలు తారలును। ఆ మహాంబుధులు అఖిల జగంబులు॥
చ॥ అండాండంబులు పిండాండంబులు। బ్రహ్మాండంబులు బ్రహ్మ మొదలుగ॥
చ॥ నదులు వనంబులు నానా మృగములు। విదిత కర్మములు వేద శాస్త్రములు॥
చ॥ అష్ట దిక్కులును ఆది శేషుడును। అష్ట వసువులు అరిషడ్వర్గము॥
చ॥ ధీరుడు భద్రాచల రామదాసుని। కోరిక లొసగెడి తారక నామము॥

12) చరణములే నమ్మితి - కాపి ఆది - తాళమ్

ప॥ చరణము లే నమ్మితి నీ దివ్య చరణములే నమ్మితి॥
చ॥ వారధి గట్టిన భద్రాచల। వరదా వరదా నీ దివ్య॥
చ॥ ఆదిశేష నన్నరమర జేయకు-। మయ్యా అయ్యా అయ్యా నీ దివ్య॥
చ॥ వనమున రాతిని వనితగా జేసిన। చరణం చరణం చరణం నీ దివ్య॥
చ॥ పాదారవిందమే ఆధారమని నేను। పట్టితి పట్టితి పట్టితి నీ దివ్య॥
చ॥ వెయ్యారు విధముల కుయ్యాలించిన। అయ్యా అయ్యా అయ్యా నీ దివ్య॥
చ॥ బాగుగ నన్నేలు భద్రాచల రామ। దాసుడ దాసుడ దాసుడ నీ దివ్య॥

13) ఏమయ్య రామ - కాంభోజి - ఝంపె- తాళమ్

ప॥ ఏమయ్య రామ బ్రహ్మేంద్రాదులకు నైన। నీ మాయ తెలియ వశమా శ్రీరామ॥
చ॥ కామారి వినుత గుణ ధామ కువలయ దళ-। శ్యామ నను గన్న తండ్రి శ్రీరామ॥
చ॥ సుతుడనుచు దశరథుడు। హితుడనుచు సుగ్రీవు-।
దతి బలుడనుచు కపులు శ్రీరామ। క్షితి నాథుడనుచు భూ-।
పతులు కొలిచిరి గాని। పతిత పావనుడనుచు మది తెలియ లేరైరి॥
చ॥ చెలికాడనుచు పాండవులు। విరోధి వటంచు అల। జరాసంధాదులు శ్రీరామ।
కల వాడవని కుచేలుడు। నెరిగిరే గాని ఓ జలజాక్ష। నిన్ను సేవింప లెరైరి॥
చ॥ నరుడవని నరులు తమ। దొర వనుచు యాదవులు।
వరుడ వనుచు గోప సతులు శ్రీరామ। కరి వరద భద్రగిరి శ్రీ।
రామదాసనుత పరమాత్ముడని। నిన్ను భావింప లేరైరి॥

14) ఎన్నగాను రామ భజన - పంతువరాళి రూపక - తాళమ్

ప॥ ఎన్నగాను రామ భజనకన్న మిక్కిలున్నదా॥
చ॥ సన్నుతించి శ్రీరామచంద్రు తలచవే మనస।
కన్న విన్న వారి వేడుకొన్న నేమి ఫలము మనస॥

చ॥ రామచిలక నొకటిపెంచి ప్రేమ మాటలాడ నేర్పి।
రామ రామ రామ యనుచు రమణి యొకతే పల్కగా।
ప్రేమ మీర భద్రాద్రి ధాముడై రామవిభుడు।
కామితార్థము ఫలము లిచ్చి కైవల్య మొసగ లేద॥

చ॥ శాపకారణము నహల్య చాపరాతి చందమాయె।
పాప మెల్ల బాసె రామ పదము సోకినంతనే।
రూపవతులలో అధిక రూపు రేఖలను కలిగియు।
తాపమెల్ల తీరి రామతత్త్వమెల్ల తెలుపలేదా॥

15) గరుడ గమన రారా - యమునాకల్యాణి - ఆది

ప॥ గరుడ గమన రారా నను నీ కరుణ నేలు కోర॥

అప॥ పరమ పురుష ఏ వెరవు లేక నీ। మరుగు జొచ్చితిని అరమర సేయక॥

చ॥ పిలువ గానె రమ్మి అభయము తలపగానె ఇమ్మి।
కలిమి బలిమి నా కలలో నీవని పలువించిన నను గన్న అయ్య॥

చ॥ పాల కడలి శయనా దశరథ బాల జలజ నయన।
పాల ముంచినా నీట ముంచ్చినా నీ। పాల బడితిని జాలము సేయక॥

చ॥ యేల రావు స్వామి నను ఇపుడేలుకో వదేమి। యేలు వాడవని చాల నమ్మితిని।
యేల రావు కరుణాల వాల హరి॥

చ॥ ఇంత పంత మేల భద్ర గిరీశ వరకృపాల।
చింత లణచి శ్రీరామ దాసుని। అంత రంగ పతివై రక్షింపుము॥

16) జయ జానకి రమణ - భాగేశ్వరి - ఆది

ప॥ జయ జానకి రమణ జయ విభీషణ శరణ।
జయ సరోరుహ చరణ జయ తమో హరణ॥

అప॥ జయ త్రిలోక శరణ్యా జయ భక్త కారుణ్య।
జయ రమ్య లావణ్యా జయ సద్ వరేణ్యా॥

చ॥ సకల లోక నివాస సాకేత పుర వాస।
అకళంక నిజ హాస అబ్జ హాస అబ్జ ముఖ భాస॥

చ॥ శుక మౌని నుతిపాత్ర సుభరమ్య చారిత్ర।
మకర కుండల వక్త్ర మహనీయ గాత్ర॥

చ॥ కమనీయ శాంతీర కౌస్తుభా లంకార।
కమలాక్ష రఘు వీర కలుష సంహార॥

చ॥ సమర రిపు జయ ధీర సకల గుణ గంభీర।
అమల ప్రుత్సంచార అఖిలార్తి హార॥

చ॥ రూప వర్జిత మార రుచిర సద్గుణ శూర।
భూప దశరథ కుమార భూరి యాభరణ హర॥

చ॥ పాప సంఘ విదార పంక్తి ముఖ సంహార।
శ్రీపతే సుకుమార సీతా విహార॥

17) నీ సంకల్పం - పూర్వికల్యాణి - ఆది

ప॥ నీ సంకల్పం బెటు వంటిదో గన నెంత వాడరా రామా॥

అప॥ వాసి తరిగి నీ దాస జనులు భువి। గాశి పడిన ని ఘన మెవ్వరిదో॥

చ॥ బ్రోచిన మరి విడ జూచిన నీ క్రుప। గాచి యుండు గాని।
తోచి తోచకను తొడరి కరంబుల। చాచి పరుల నే యాచన సేయను॥

చ॥ పటుతరముగ నీ మటు మాయలకును। నెటువలె నోర్తును।
చటుల తరంబుగ చెలగు భవాంబుధి। నెటు దాటుదు నేనెవరిని దూరుదు॥

చ|| భావజ రిపునుత పరమ పురుష నీ | భావము తెలియదుగ
దేవ దేవ నీ సేవక జనులకు | సేవకుడను నను గావుము మ్రొక్కెద ||
చ|| దరి జేర్చెదవని ధైర్యము చే నీ | దరి చేరితిని గాని |
అరసి బ్రోవగదె యారడిపెట్టుట | యెరుగ నైతి నా దొరవను కొంటి ||
చ|| శరణాగత రక్షణ భవ | సాగర తరణ రిపు హరణ |
కరుణ జూడు భద్రాద్రి నివాసా | అరమర చేయకు హరి నిను నమ్మితి ||

18) శరణాగత రక్షణ - యమునాకల్యాణి - ఏక

ప|| శరణాగత రక్షణ బిరుదని నే శరణంటి గదయ్యా |
వెరువకు మని అభయంబొసంగవే నను గన్న తండ్రివయ్యా ||
అప|| కరి వరదా సిరులొసగను దశరథ కుమార రావయ్యా |
నిరతము నీ నామము జిహ్వకు రుచి కర మది ఈవయ్యా ||
చ|| నరహరి బాలుని గాచిన శ్రీ జగన్నాథ వినవయ్యా |
గరుడ వాహనుడపై నా కన్నుల గనుపింపవయ్యా ||
చ|| ఆది దేవ నీ చిత్తము భాగ్యము ఆదరింపవయ్యా |
నీ దాసులకును నే దాసుడ దయ యుంచి యేలుమయ్యా ||
చ|| హరి నీ తోటి సమాన మైన మా యాప్తులు యెవరయ్యా |
కరుణా సాగరుడవని మొరలిడగా కనికరించ వేమయ్యా ||
చ|| కోరితి నా దైవము నీవే యను కొంటిని గదయ్యా |
నేరము లెంచక గారవించి కృప నేలు నల్లనయ్యా ||
చ|| మురిపెముగ శ్రీ రామదాసుడని ముచ్చట లాడుమయ్యా |
నరులను బ్రోచెడి భద్రాచలపతి నీవు గాదటయ్యా ||

19) సీతా రామ స్వామీ సావేరి -ఆది

ప|| సీతా రామ స్వామీ నేజేసిన నేరంబేమి |
అప|| ఖ్యాతిగ నీ కంజ యుగమునే | ప్రీతిగ దలప భేద మెంచితినా ||
చ|| రంగుగ నాపది వేళ్ళకు రత్నపు - టుంగరములు నిన్నడి గితినా |
సంగతి బంగారు శాలువ పాగా - అంగీల నడి కట్లడిగితినా |
చెంగటి భూసుర పుంగవు లెన్నగ - చెవులకు చౌకట్లడిగితినా |
పొంగుచు మువ్వలు ముత్యపు సరములు - బాగుగ నిమ్మని యడిగితినా ||
చ|| ప్రేమతో నవ రత్నంబులు దాపిన -హేమ కిరీటంబడిగితినా |
కోమలమగు మెడలో పుష్పపు - ధామములు నే నడిగితినా |
మోమాటము పడకుండగ నీదగు - మురుగులు గొలుసులు అడిగితినా |
కమలేక్షణ మిము సేవించుటకై - ఘనముగ రమ్మని పిలిచితి గాని ||
చ|| తరచున నీ పదముల నమరిన - సరిగజ్జల నిను నే నడిగితినా |
కరుణా రస ముప్పొన్న గజ తురగము లిమ్మని నే నడిగితినా |
పరమాత్మ నీ బంగారు శాలువ -పై గప్పగ నే నడిగితినా |
స్మర సుందర వర సమ్రక్షక - వర మిమ్మని నిన్నడిగితినా ||
చ|| ప్రశస్థ భద్రాద్రీశుడవని - ప్రభుత్వ మిమ్మని యడిగితినా |
దశరథ సుత నీచేత ధరించిన - దాన కంకణ మ్మడిగితినా |
విశదముగా నీ మేలిమి మొలనూల్ - వేడుకతో నే నడిగితినా |
ఏదుము భూమిని కుచ్చల నేలకు - నెక్కువగా నిన్నడిగితినా ||

20) రామ దైవశిఖామణి సురరాజ - తోడి - త్రిపుట

ప|| రామ దైవశిఖామణి సురరాజ మహోజ్జ్వల భూమణి ||
అప|| తామరసాక్ష సుధీమణి భవ్య తారక భక్త చింతామణి ||

చ|| నాడే మిమ్ము వేడుకొంటిగా శరణాగత బిరుదని వింటిగా |
వేడుకై మిము పొగడ గంటిగా నన్ను దిగవిడనాడ వద్దంటిగా ||

చ|| చింతసేయగ నేమిలేదుగా ముందు చేసిన గతి తప్పబోదుగా |
ఇంతకు మిక్కిలి రాబోదుగా నే యితరుల గొలిచేది లేదుగా ||

చ|| తమ్ముడు నీవొక జంటను రామదాసుని రక్షించుటను |
నమ్మితి నుండు మాయింటను భద్రాచల వాస నీ బంటును ||

21) హరి హరి రామ నన్నరమర - ధన్యాసి - ఆది

ప|| హరి హరి రామ నన్నరమర జూడకు | నిరతము నీ నామస్మరణ మేమరను ||

చ|| దశరథ నందన దశముఖ మర్దన | పశుపతి రంజన పాపవిమోచన ||

చ|| మణిమయ భూషణ మంజుల భాషణ | రణ జయ భీషణ రఘుకుల పోషణ ||

చ|| పతితపావన నామ భద్రాచలధామ | సతతము శ్రీరామ దాసు నేలుమా రామ ||

22) కోదండరాములు మముగన్న - ధన్యాసి - త్రిశ్ర ఏక

ప|| కోదండరాములు మముగన్న వారు | కుదురుగ మము పెంచి విడనాడలేరు ||

చ|| ముదముతో కూడుకొని తమ్మునితోడ ఖలులు | బాధించు వేళ నాకు భక్తితోడు ||

చ|| సీతారామ నామములే మా జిహ్వయందు యమ- | దూతల పారద్రోలు దొడ్డమందు ||

చ|| పట్టాభిరాముల చేపట్టి నాము మేము | గట్టిగ యమునికి నామమిడి నాము ||

చ|| ప్రేమతో భద్రగిరీశ రామదాసుని | రామస్వామి వేగ రక్షింపుమయ్యా ||

23) రామ దయ జూడవే భద్రాచల - ధన్యాసి - ఆది

ప|| రామ దయ జూడవే భద్రాచల | రామా నను బ్రోవవే సీతా ||

అప|| రామా దయ జూచి రక్షించి మమ్మేలు | రామా రణరంగ భీమా జగదభి- ||

చ|| రాజీవ దళలోచనా భక్త ప- | రాధీన భవ మోచన |
రాజ రాజ కుల రాజ రాజార్చిత | రాజిత వైభవ రాజాలలామ ||

చ|| తాటక సంహరణ మేటి | కోటి రాక్షస హరణా |
నీటుతో శ్రీరామకోటి వ్రాసితి నీకు | సాటిలేరని సారె సారెకు వేడితి ||

24) ఉన్నాడో లేడో భద్రాద్రియందు - అసావేరి - త్రిపుట

ప|| ఉన్నాడో లేడో భద్రాద్రియందు ||

అప|| ఉన్నాడో లేడో యాపన్న రక్షకుడు | ఎన్నాళ్ళు వేడిన కన్నుల కగపడడు ||

చ|| నన్నుగన్న తండ్రి నాపెన్నిధానము | విన్నపము విని తా నెన్నడు రాడాయ ||

చ|| ఆకొని నే నిపుడు చేకొని వేడితే | రాకున్నా డయ్యయ్యో కాకుత్సతిలకుడు ||

చ|| వాటముగ భద్రాచల రామదాసుతో | మాటలాడుటకు  నాటకధరుడు ||

25) నా తప్పులన్ని క్షమియించుమీ - అసావేరి - ఆది

ప|| నా తప్పులన్ని క్షమియించుమీ జగ- | న్నాథా నీవాడ రక్షింపుమీ ||

అప|| పాతకుడని ఎంచక పోషించు | దాత వనుచు నీ పదములే నమ్మితి ||

చ|| ఈయెడ నానేరము లెంచక హిత- | వైతే ద్వేషము లెంచకు మ్రొక్కెద |
చేయరాని పనులెన్నో చేసితి | కాయ తీగ కెక్కువ కాదుగదా ||

చ|| కడుపున బుట్టిన తనయుడు ఎంతో | దురుసుతనము చేసితి గాని |
కొడుకుగా రమ్మని పిలుచును  నూతిలో | పడత్రోయునా తండ్రి ఎవరైన ||

చ|| దాసును మనవిని వినుము చక్రధర | వాసవ నుత నన్నేలుకొంటివా |
నా స్వామి నమ్మితిని భద్రాద్రి ని- | వాసుడ రామదాసు నేలు తండ్రి ||

26) రామ నామనవిని చేకొనుమా - అసావేరి - చాపు

ప|| రామ నామనవిని చేకొనుమా దైవల- | లామ పరాకు చేయకుమా ||

అప|| స్వామి భద్రాచల రామ పావన దివ్య- | నామ గిరిజ నుత భీమ పరాక్రమ ||

చ|| దరిలేని జనులను గాచే | బిరుదుపూనితివి ఖ్యాతిగాను |

బరువగు నాబాధలను తీర్చ నీ-|మరుగు జేరితి నన్న రమరచేయక॥
చ॥ కపట మానసుడని మదిని యెన్న-|కిపుడు రక్షింపు సమ్మతిని|
అపరాధములను నే నాలయమైతిని|కృపజూడుము నన్ను నెపము లెన్నక॥
చ॥ పతిత పావన మూర్తివైన నీవే|గతియని యుండితి మదిలోన|
సతతము రామదాస పతివై భద్రాద్రిని|అతులిత వైభవములచే నెలకొన్న॥

27) రక్షించు దీనుని రామ - పున్నాగవరాళి - త్రిపుట
ప॥ రక్షించు దీనుని రామ రామ నీ-|రమణితోడు నన్ను రక్షించకున్న మీ-|
తండ్రి దశరథరాజు తోడు॥
చ॥ అనుచు మీరగ విభీషణుని బ్రోచితి నల్లనాడు అట్లు|
కరుణింపకున్నను మీతల్లి కౌసల్య తోడు॥
చ॥ గిరిగొన్న ప్రేమ సుగ్రీవు బ్రోచితి వల్లనాడు అట్లు|
సిరులియ్యకున్నను మీకులగురు వసిశిష్ఠ తోడు॥
చ॥ అలివేణి యహల్య శాపము బాసితి వల్లనాడు అట్లు|
కలుషములు బాపకున్న లక్ష్మణుని తోడు॥
చ॥ పాపాత్ములైన కబంధు బ్రోచితి వల్లనాడు అట్లె|
నెపము లెన్నక కృపచూడకున్న మీయింటి తోడు॥
చ॥ వదలక నీమిదనే నాసలు బెట్టవలసె నేడు|
భద్రాద్రి రామదాసుని ఏలకున్న నీపాదము తోడు॥

28) ఏల దయ రాదో రామయ్య - పున్నాగవరాళి - ఆది
ప॥ ఏల దయ రాదో రామయ్య|ఏల దయ రాదో రామయ్య నీకు॥
అప॥ శ్రీమేలుకై పాటుపడితినని యే-|ల యీ యఖాండము చాలు చాలు॥
చ॥ బ్రహ్మ గూర్చెగదే అహోపర-|బ్రహ్మ కావగదే రామ|
బ్రహ్మ జనక భవ బ్రహ్మేంద్రాదులు|బ్రహ్మానందము పాలై నారట॥
చ॥ పాపములచేత రామయ నే-|నోపలేదుగద రామ|
శ్రీపతి ఏ ప్రాపులేకను నీ-|ప్రాపె గోరితి భక్త పాపహరణ హరి॥
చ॥ తలపగ చాల ఆనంద|బాష్పము లూరెగద రామ|
నీల నీరదనిభ కోమలరూపభద్ర-|శైల వాస రామరామ నేలగ॥

29) ఇనకుల తిలక ఏమయ్య - ఆహిరి - త్రిపుట
ప॥ ఇనకుల తిలక ఏమయ్య రామయ్యా|శ్రీరామచంద్రా విని వినకున్నావు|
వినరాదా నామొర శ్రీరామచంద్రా॥
చ॥ కనకాంబరధర కపట మేలనయ్యా|శ్రీరామచంద్రా జనకాత్మజా రమణా|
జాగుసేయకు శ్రీరామచంద్రా॥
చ॥ దశ్రథసుత నాదశ జూడవయ్యా|శ్రీరామచంద్రా పశుపతినుతనామా|
ప్రార్థించి మ్రొక్కెద శ్రీరామచంద్రా॥
చ॥ నీవే గతియని నమ్మియున్నాను|శ్రీరామచంద్రా రావవే యీవేళ|
కాకుత్స కులతిలక శ్రీరామచంద్రా॥
చ॥ వైకుంఠవాసుడ విని బాధ మాన్పవె|శ్రీరామచంద్రా నీకంటే గతిలేరు|
నిర్దయజూడకు శ్రీరామచంద్రా॥
చ॥ రామభద్రశైలధామ శ్రీరామ|శ్రీరామచంద్రా వేమరు వేడెద|
రామదాసుని బ్రోవ శ్రీరామచంద్రా॥

30) నిను నమ్మి యున్నవాడను - మాయామాళవగౌళ - త్రిపుట
ప॥ నిను నమ్మి యున్నవాడను ఓ రామ॥
చ॥ నిన్ను నమ్మినవాడ పరులను వేడ నిక|మన్నన జేసి పాలింపవే ఓ రామ॥

చ॥ బ్రతిమాలి వ్రతము చెడుటేగాని యిదేమి సుఖము। వెత నొందగ జాలనే ఓ రామ॥
చ॥ మానము విడిచి కసుమాల పొట్టకొరకై। మానవుల వెంబడింతునే ఓ రామ॥
చ॥ సతతము రక్షించు చతురత నీకున్నప్పుడు మరి। చంచలింప నేటికే ఓ రామ॥
చ॥ సతతము భద్రాద్రి స్వామి శ్రీరామ దాస। పతివై నన్నాదరించవే ఓ రామ॥

31) దరిశనమాయెను శ్రీరాములవారి - మేచబౌళి - త్రిపుట

ప॥ దరిశనమాయెను శ్రీరాములవారి। దరిశనమాయెను దరిశనమాయెను॥
చ॥ దరిశనమాయెను ధన్యుడనైతిని। యురమునను సిరి మెరయుచున్నవాని।
చ॥ శుకమునులకు యోగి ప్రభులకు దైవము। అభిముఖుడై యాననము జూపనివాని॥
చ॥ కండ క్రొవ్వున తను మరచువాని తల। చెండెదనని కోదండ మెత్తిన వాని॥
చ॥ పరమ భక్తుల కిల సిరులొసగెదనని। కరమున దాన కంకణము గట్టిన వాని॥
చ॥ స్థిరముగ భద్రాచల రామదాసుని। అరసి బ్రోచెదనని బిరుదు దాల్చిన వాని॥

32) కంటి మా రాములను కనుగొంటి నేను - మేచబౌళి/కాంభోజి - ఝంప

ప॥ కంటి మా రాములను కనుగొంటి నేను॥
చ॥ కంటి నేడు భక్త గణముల బ్రోచు మా-। యింటి వేలుపు భద్రగిరినున్న వాని॥
చ॥ చెలువొప్పుచున్నట్టి సీతాసమేతుడై। కొలువు తీరిన మా కొదండరాముని॥
చ॥ తరణికుల తిలకుని ఘన నీలగాత్రుని। కరుణారసము కురియు కందోయి గలవాని॥
చ॥ ఉరు మంచి ముత్యాలసరములు మెరయగా। మురిపెంపు చిరునవ్వు మోముగలిగిన వాని॥
చ॥ ఘల్లు ఘల్లుమను పైడిగజ్జెలందెలు మ్రోయగ। తళుకు తళుకు పాదతలము గలిగినవాని॥
చ॥ కరకు బంగరు చేల కాంతి జగములు గప్ప। శర చాపములు కేల ధరియించు స్వామిని॥
చ॥ ధరణిపై శ్రీరామదాసు నేలెడు వాని। పరమ పురుషుండైన భద్రగిరిస్వామిని॥

33) అయ్యయ్యో నే నెరనైతిని ఆది - మేచబౌళి త్రిపుట

ప॥ అయ్యయ్యో నే నెరనైతిని ఆదినారాయణుని తెలియనైతిని॥
అప॥ వెయ్యార్యు జన్మాల వెత జెందితిగాని। చెయ్యన సద్గతి సాధింప లేనైతి॥
చ॥ మోస మేమని తలచియుండు దోస-। వాసనల తగిలి తేమందు ఆశా-।
పాశములను అరసి బ్రోచి ముందు। వాసిగ వైరాగ్య వాసన గననైతి॥
చ॥ మూడు మేలని నమ్మియుంటి నిరు-। మూడు శత్రుల కూడియుంటి మాటికి।
రెంటి మార్చి శత్రు మూటికెక్కువైన। కూటస్థు పొగడ నేనుకూడ లేనయితి॥
చ॥ వదలించి బంధముల విడజేసిన భద్ర-। గిరి రాఘవులతో నేను కలసి।
సదయుడవైగని శ్రీరామదాసుని। స్థిరముగ పోషించుడని వేడనైతి॥

34) కోదండ రామ కోదండ - ఆనందభైరవి - త్రిశ్ర ఏక

ప॥ కోదండ రామ కోదండ రామ। కోదండ రామ కోట్యర్క రామ॥
చ॥ నీదండ నాకు నీవెందుబోకు। వాదేల నీకు వద్దు పరాకు॥
చ॥ శ్రీరామ మమ్ము చేపట్టుకొమ్ము। ఆదుకోరమ్ము ఆరోగ్యమిమ్ము॥
చ॥ జయరఘువీర జగదేక శూర। భయ నివార భక్త మందార॥
చ॥ మణిమయభూష మహలక్ష్మితోష। రణవిజయ ఘోష రమణీయ వేష॥
చ॥ ఏలరామయ్య ఏమంటినయ్య। పాలింపవయ్య ప్రౌఢిగనవయ్య॥
చ॥ తల్లియు నీవే తండ్రియు నీవే। తాతయు నీవే దైవము నీవే॥
చ॥ సరసిజనేత్ర సౌందర్యగాత్ర। పరమ పవిత్ర భవ్యచరిత్ర॥
చ॥ ఏ బుద్ధి వీడు ఎరగని వాడు। పాపడు వీడు బడలియున్నాడు॥
చ॥ పాపని లేపు ప్రజలను గల్పు। ఆపర బాపు అటు బ్రీతి జూపు॥
చ॥ నమ్మిన చిన్న వాడితడన్న। మమ్ములగన్న మాయన్నవన్న॥
చ॥ లేదు మీ సాటి ఎవరు మీ పాటి। రారు మీ సాటి రాజుల యేటి॥
చ॥ దశరథ బాల దాసానుకూల। దశముఖ కాల ధరణీ కపాల॥

చ॥ మారుత భీమ మాల్యాభి రామ। కల్యాణరామ కారుణ్య రామ॥
చ॥ మంజుళ భాష మణిమయభూష। కుంజరపోష కువలయ వేష॥
చ॥ పుట్టింప నీవె పోషింప నీవె। ఫలమియ్య నీవె భాగ్యము నీవె॥
చ॥ శరణన్నచోట క్షమసేయుపూట। బిరుదు నీ దౌట ఎరిగినమాట॥
చ॥ మురళీలోల మునిజన పాల। మృదు వనమాల మోహనశీల॥
చ॥ రావయ్య వీని రక్షింతుగాని।సేవ జేసితిని స్వామి నీవని॥
చ॥ రావణ భంగ రమణీయపాంగ। పావని తురంగ పాదాబ్జ గంగ॥
చ॥ మందార హార మన్మథాకార। మహిత విచార మౌక్తిక హార॥
చ॥ వందనమయ్య వాదేలనయ్య। దండన జేయ తగదు మీకయ్య॥
చ॥ శ్రీవిజయరామ శ్రీతులశి ధామ। పావననామ భద్రాద్రిరామ॥
చ॥ లలితహాస లక్ష్మీవిలాస। పాలిత రామదాస భద్రాద్రివాస॥

35) ఏమిర రామ నావల్ల నేర - నాదనామక్రియ - ఆది

ప॥ ఏమిర రామ నావల్ల నేర మేమిరా రామ॥
చ॥ ఏమిర రామ ఈ కష్టము। నీ మహిమో నా ప్రారబ్ధమో॥
చ॥ కుండలిశయన వేదండ రక్షకా। అఖండతేజ నాయండ నుండవే॥
చ॥ పంకజలోచన శంకరనుత నా-। సంకటములను మాన్పవె పొంకముతోను॥
చ॥ మంధరధర నీ సుందర పదములు। ఇందిరేశ కనుగొందు జూపవే॥
చ॥ దినమొక ఏడుగ ఘనముగ గడిపితి। తనయుని మీదను దయలేదయయో॥
చ॥ సదయహృదయ నీ మృదు పదములు నా-। హృదయ కమలమున వదలక నిలిపితి॥
చ॥ రామ రామ భద్రాచల సీతా-। రామదాసుని ప్రేమతో నేలవే॥

36) ఇతరము లెరుగనయ్య నా - నాదనామక్రియ - ఆది

ప॥ ఇతరము లెరుగనయ్య నా-। గతి నీవే శ్రీరామయ్యా॥
చ॥ కోపము సెయవద్దు నా కోరిక లొసగుము ఈ ప్రొద్దు।
తాపము చెందవద్దు నా పాపము బాపుము ఈ ప్రొద్దు।
ప్రాపు దాపు నా ప్రాణము నీవే యీ పట్టున నీ పట్టు వదలక॥
చ॥ తప్పులెన్న వద్దంటి నా తల్లి తండ్రి నీవంటి।
వొప్పుల కుప్పవంటి మా యప్పవు నీవనుకొంటి।
అప్పటప్పటికి తప్పక నీవే తిప్పలు పెట్టక సద్దుకొనుమీ॥
చ॥ నా మీదను దయరాదా రామ నామనవిని వినరాదా రామ।
వేమరు నాతో వాదానన్ను వెరవకు మీ యనరాదా రామ।
ప్రేమ మీర మా భద్రాచలపురి రాముడవై రామదాసుని యేలుమీ॥

37) నారాయణ యనరాదా మీ - నాదనామక్రియ - త్రిపుట

ప॥ నారాయణ యనరాదా మీ-। నాలికపై ముల్లు నాటియున్నదా॥
చ॥ పనిలేని వార్తలు నూరు యట్టే। పలుమారు వాదించి పలుకుచున్నారు।
మనమున వెతలెల్ల తీరు మీ-। జననము లీడేరు జనులార మీరు॥
చ॥ ఆలుబిడ్డలు పొందు బాసి నట్టి। అడవి లోపల పండుటాకులు మేసి।
జాలిచెందుట వట్టిగాని। లెస్స సంసారియైయుండి సమబుద్ధిచేసి॥
చ॥ తొడరి చిక్కులు బుట్టు తాను బుద్ధి। బొడమి నీయడు ఒక గడియైనాను।
అడలి సంసారములోను చిక్కు। బడనేల నీబుద్ధి బంగారుగాను॥
చ॥ కలుష వారధికి నావ నిన్ను। గలిసేటందుకు చక్కని బాట త్రోవ।
ఇలలో తెలివికి దేవ దేవ। నరహరి రామకీర్తనములె లేవ॥
చ॥ కామక్రోధముల చాలించి పూర్వ। కర్మ బంధములెల్ల తుదముట్టత్రెంచి।
శ్రీమంతుడై భక్తిగాంచి। భద్రాచల రామదాసుని మదిలోన యెంచి॥

38) రామ పరాకు రఘురామ పరాకు - నాదనామక్రియ - త్రిశ్ర ఏక

ప॥ రామ పరాకు రఘురామ పరాకు । స్వామి భద్రశైల ధామ పరాకు ॥

చ॥ శ్రీవత్స కౌస్తుభ సింహ పరాకు । శ్రీ వల్లభ కారుణ్య పరాకు ॥

చ॥ అక్షయ పాండవ పక్ష పరాకు । పక్షివాహన భక్త రక్ష పరాకు ॥

చ॥ భద్రేభ వరద దాసభద్ర పరాకు । చిద్రూప కరుణా సముద్ర పరాకు ॥

చ॥ హీరమాణిక్య కేయూర పరాకు । తార హార యశపూర్ణ పరాకు ॥

చ॥ కుంభ నికుంభ నిర్దంభ పరాకు । గంభీర సమర విజృంభ పరాకు ॥

చ॥ ఖండాఖండ ఉద్దండ పరాకు । చండ ప్రచండ కోదండ పరాకు ॥

చ॥ ప్రేమతో భద్రాద్రి ధామ పరాకు । రామదాస పోష రామ పరాకు ॥

39) ఎంతచేసితివి రామ నిన్నేమందు - నాదనామక్రియ - ఝంపె

ప॥ ఎంతచేసితివి రామ నిన్నేమందు । నిన్నేమందు సార్వభౌమ రామ ॥

అప॥ పంతమా నామీద పరమపావన నామ । సంతోష ముడిపితివి సకల సద్గుణ ధామ ॥

చ॥ నిన్నె దైవంబనుచు నమ్మి రామ । తిన్నగా దుఃఖముల జిమ్మి రామ ।<br>కన్న దినమని నెమ్మి నిన్ను సేవింపగా । నన్నిట్టు నట్టేట ముంచు టెరుగకపోతి ॥

చ॥ అన్నన్న మాటాడవేరా నీ- । కన్నులను నను జూడవేరా రామ ।<br>చిన్నెలన్నియు దరిగియున్న ఈ చిన్నన్న । గ్రన్న నను జూడుమాయన్న ఓ రామన్న ॥

చ॥ భద్రాద్రివాసుడే మనుపు మము నిరుప- । ద్రవముగ నుండుమనుచు రామ ।<br>రుద్రనుత కరుణాసముద్ర యో శ్రీరామ । భద్ర నిన్నే మదిని భద్రముగ నమ్మితి ॥

40) అమ్మనన్ను బ్రోవవే రఘురాముని - సావేరి - త్రిపుట

ప॥ అమ్మనన్ను బ్రోవవే రఘురాముని । కొమ్మ నన్ను కావవే ॥

చ॥ అమ్మనను బ్రోవవే సమ్మతి తోడ మా- । యమ్మ వనుచు నిన్ను నెమ్మది గొలిచెద ॥

చ॥ కన్నతల్లి నీవు కనుగొని నాపాటు । విన్నప మొనరించి వేగమే విభునితో ॥

చ॥ యుల్లములోన మీయుభయుల నెరనమ్మి । యెల్లవేళల వేడి వేసారితి నిపుడు ॥

చ॥ చలముమాని భద్రశైల రామదాసు । నలసట బెట్టక యాదరణ జేసి ॥

41) శ్రీరాముల దివ్యనామ స్మరణ చేయుచున్న - సావేరి - తిశ్ర ఏక

ప॥ శ్రీరాముల దివ్యనామ స్మరణ చేయుచున్న । ఘోరమైన తపములను కోర నేటికే మనసా ॥

అప॥ తారక శ్రీరామనామ ధ్యానము జేసిన చాలు । వేరు వేరు దైవములను వెదుక నేటికే మనసా ॥

చ॥ భాగవతుల పాదజలము పైన చల్లుకొన్న చాలు । భాగీరథికి పొయ్యేననే భ్రాంతి యేటికే మనసా ।<br>భాగవతుల వాగమృతము పానము జేసిన చాలు । బాగు మీరినట్టి యమృత పానమేటికే మనసా ॥

చ॥ పరుల హింస సేయకున్న పరమధర్మమంతే చాలు । పరులను రక్షింతునని పల్కనేటికే మనసా ।<br>దొరకొని పరుల ధనముల దోచక యుండితెచాలు । గురుతుగాను గోపురము గట్టనేటికే మనసా ॥

చ॥ పరగ దీనజనులయందు పక్షముంచినదే చాలు । పరమాత్మునియందు ప్రీతిబెట్టనేల మనసా ।<br>హరిదాసులకు పూజలాచరించిన చాలు । హరిని పూజచేతుననే అహ మదేటికే మనసా ॥

చ॥ జప తపానుష్ఠానములు సలిపిరి మూఢులకై బుధులు । జగదీశుని దివ్యనామచింతన కోసరమై మనసా ।<br>చపలములేకేవేళ చింతించే మహాత్ములకు । జప తపానుష్ఠానములు సేయ నేటికే మనసా ॥

చ॥ అతిథివచ్చి ఆకలన్న యన్నమింత నిడిన చాలు । క్రతువుసేయవలెననే కాంక్ష యేటికే మనసా ।<br>సతతము మా భద్రగిరి స్వామి రామదాసుడైన । నితర మతములని యేటికి వెతలేటికే మనసా ॥

42) భళి వైరాగ్యంబెంతో బాగై యున్నది - చక్రవాకం - త్రిపుట

ప॥ భళి వైరాగ్యంబెంతో బాగై యున్నది చం- । చలమైన నామనసు నిశ్చలమై యున్నదే ॥

చ॥ అరిషడ్వర్గములు నన్నంటకున్నవి శ్రీ- । హరి నామ స్మరణ జిహ్వాను అనువై యున్నది ॥

చ॥ గురుధ్యానమున మనసుకుదురై యున్నది చిత్త- । మిరువది యారింటి మీద నిరవై యున్నది ॥

చ॥ పరమ శాంతమెన్నగను బాగై యున్నది మాకు । పరతత్త్వమందే మా బుద్ధి పట్టియున్నది ॥

చ॥ విరసము పోరులేని విధమై యున్నది మాకు । ప్రకృతి యెడబాసి మోక్షమున కిరవై యున్నది ॥

చ॥ గురి భద్రాద్రీశునందే గురువై యున్నది యిపుడు। అరమరలేక రామదాసుడనదగి యున్నది॥

43) రామహో రఘురామహోహేసీతా - సౌరాష్ట్రి - త్రిపుట

ప॥ రామహో రఘురామహోహేసీతా-। రామ హో రఘు రామ హో॥

చ॥ రామ హో భద్రశైల ధామ హో భక్తపాల। నేమహో సీతాలోల స్వామి హో సత్యశీల హో॥

చ॥ అగణిత గుణధామ అజభవ నుత నామ। నగధర మేఘశ్యామ నత జనాశ్రిత రామ॥

చ॥ శరధి బంధన శౌర్య శత్రుసంహార ధైర్య। గురు జన కార్య ధుర్య కోమలాంగ సౌందర్య॥

చ॥ శరదిందు నిభానన శతమన్మథ సమాన। నిరుపమానంద ఘన నిజదాసావన రామ॥

44) కరుణించు దైవలలామ అహో - సౌరాష్ట్రి - త్రిపుట

ప॥ కరుణించు దైవలలామ అహో। పరమ పావననామ పట్టాభిరామా॥

చ॥ అన్నవస్త్రము లిత్తుమనుచు దొర-। లన్నారు మనిచెదమనుచు ఆయు-।
రన్నం ప్రయచ్ఛతి యనుచు నూర-। కున్నాను నీవే మాకున్నా వనుచు॥

చ॥ మరియింత కాలమ్ము దనుక మిమ్ము। మరచితిననుచు తప్పునతలచక మమ్ము।
దరిజేర్చుడని వేడితిని మీది। శరణాగత త్రాణ బిరుదు గనుక॥

చ॥ పరుల గొలుచుటకన్న ఇల భద్ర-। గిరి రాఘవుల వేడుకొనుట ఇహ।
పరములకు దారియని వింటినే। దరహాసముఖ రామదాసపోష॥

45) కరుణ జూడవే ఓ యమ్మ - సౌరాష్ట్రి - త్రిపుట

ప॥ కరుణ జూడవే ఓ యమ్మ। కాకుత్సరాముని కొమ్మ॥

అప॥ శరణంటి ననుగావవమ్మ। జనక తనయ సీతమ్మ॥

చ॥ సరసిజాసను గన్న సాధ్వి నీమహిమల నెన్నగా।
తరమే యింద్రాదులకైనా తథ్యమిది స్మృతులచే విన్నా॥

చ॥ కలకంఠి నీ ముద్దులమోము కనుగొంటి నాదే భాగ్యము।
ఎలనాగ నే నోచిన నోము ఎన్న ఎవరి శక్యము ఓ యమ్మ॥

చ॥ పతితపావననామి నీ భాను వంశాబ్ధి సోముని।
క్షితి విజయుని నేలిన ఘనుని చెలిమిచేసిన పరమ కల్యాణి॥

చ॥ భద్రాద్రివాసుని కొమ్మ భద్రాద్రి శ్రీరామదాసుని కమ్మ।
భద్రములొసగుమి అమ్మా భద్రం తే మాయమ్మ॥

46) ఆనబెట్టితినని ఆయాస పడవద్దు - భైరవి - త్రిపుట

ప॥ ఆనబెట్టితినని ఆయాస పడవద్దు। రామచంద్ర నా పామరత్వము చేత।
బ్రతిమాలుకొనియెద రామచంద్ర॥

చ॥ తామసింపక యిత్తరి కృపచూడు రామచంద్రా।
తడయక నీ తల్లితండ్రుల యానతీరు రామచంద్రా॥

చ॥ సేవకునిగాచి చెయిబట్టి రక్షింపు రామచంద్రా।
చెలువుగ సీతాదేవి యానతీరు రామచంద్రా॥

చ॥ కోరిక దయచేసి కొదువలు తీర్చుమో రామచంద్రా।
కొమరొప్ప మీ కుల గురువు లానతీరు రామచంద్రా॥

చ॥ నెనరుంచి నామీద నిరతము బ్రోవుము రామచంద్రా।
వినయముగ సౌమిత్రి యానతీరు రామచంద్రా॥

చ॥ వేడుక మీరగ రక్షింపుమీ రామచంద్రా।
జోడుగ భరతశత్రుఘ్నుల యానతీరు రామచంద్రా॥

చ॥ జంటగ మీవెంట బంటుగ నేలుము రామచంద్రా।
తంటలేక మీ యింటి యానతీరు రామచంద్రా॥

చ॥ ఆదరింపుము నన్ను అడియాస దాసుడ రామచంద్రా।
వాదేల రామదాసుని బ్రోవుమిక శ్రీ రామచంద్రా॥

47) మారుతే నమోస్తుతే మహామతే - భైరవి - త్రిశ్ర ఏక

ప॥ మారుతే నమోస్తుతే మహామతే మారుతే నమోస్తుతే ॥

చ॥ శ్రీరఘూత్తమ పాదచింత నాపహతభేద ।
పూరితాంతర ప్రమోద భూషిత ధీత వేద ॥

చ॥ బుద్ధిబలాది దాన పోషితాఖిల దీన ।
సిద్ధ యోగీశ ప్రధాన శ్రీహరే మంజులగాన ॥

చ॥ భద్రగిరి రామపాద భక్తజనిత వినోద ।
భద్రదాయక ప్రసీద పాహిమాం మంజులనాద ॥

48) నమ్మినవారిని మోసముచేయుట - భైరవి - త్రిశ్ర ఏక

ప॥ నమ్మినవారిని మోసముచేయుట । న్యాయము గాదుర నాతండ్రి ।
సమ్మతమౌనా చూచే వారికి । చక్కన గాదుర రఘునాథా ॥

చ॥ విన్నారంటే పరులందరు నిను । విడనాడుదురే రఘునాథా ।
అన్నా నీకిది చిహ్నము గాదుర । ఆదుకోవలెనురా రఘునాథా ॥

చ॥ నిన్నా నేడ నిన్ను కొలిచేది । నీకేల తెలియదు రఘునాథా ।
ఎన్నాళ్ళీ కష్టము పడుదు । నిక తాళనురా రఘునాథా ॥

చ॥ డబ్బులకై నేను దెబ్బలు పడినది । దబ్బర గాదుర రఘునాథా ।
నిబ్బరముగ రానదాసు నేలుము మా । యబ్బ తాళనురా రఘునాథా ॥

49) రామచంద్రా నన్ను రక్షింపవదేమో - హంసధ్వని - త్రిపుట

ప॥ రామచంద్రా నన్ను రక్షింపవదేమో నేనెరుగ ।
రామచంద్రా నన్ను రక్షింపవదేమో నేనెరుగ ॥

చ॥ నీ చిత్తము నా భాగ్యము నిన్నే నెర నమ్మితి ।
ఏచక నా మొరవిని నను రక్షింపవే ॥

చ॥ భరతునివలె పాదుకలను పూజసేయ నేర ।
కోరి లక్ష్మణువలె కొలువగ నేర ॥

చ॥ ఓర్పుతో గుహునివలెను వోడ నడుపనేర ।
నేర్పుతో నా వాలివలె నిన్నెరుగ నేర ॥

చ॥ అంగదువలె నే నడపము పట్టనేర ।
సంగరమున సుగ్రీవునివలె సాధింపనేర ॥

చ॥ గాలిపట్టివలె నే తాళిమిగ మోయనేర ।
బలిమితో హనుమంతునివలె పాటుపడనేర ॥

చ॥ గజరాజువలె గట్టిగ మొరపెట్టనేర ।
విజయుని సతివలె వినుతిసేయనేర ॥

చ॥ గురిగ జాంబవంతునివలె కోరి భజింపనేర ।
చేరి విభీషణునివలె శరణనగనేర ॥

చ॥ వర జాటాయువువలె ప్రాణము లియ్యనేర ।
కరము నహల్యవలె కీర్తింపగ నేర ॥

చ॥ నేను రామదాసువలె మిము భజింపనేర ।
నన్ను రక్షింపుము భద్రాచల రామ ధీర ॥

50) రా రా రామ సీతా రామ రారా - ఆనందభైరవి - ఆది

ప॥ రా రా రామ సీతా రామ రారా ॥

చ॥ రామ రారా నిను చాల । రాజులందరు పిలువ వచ్చిరి ।
క్షేమ మొసగ భద్రశైల । ధాముడవై వెలసిన తండ్రి ॥

చ॥ మౌని యాగము గాచి శిలను । మగువచేసి జనకు నింట ।

శివుని విల్లు విరచి మించి। సీతను చేకొన్న స్వామి॥
చ॥ తపసి వేష మలవరించి। తండ్రి కొరకు వనమున నేగి।
తపన సుతుని గాచి యుదధి। దాటి రావణుని ద్రుంచిన॥
చ॥ లంక విభీషణుని కొసగి। లలనగూడి అయోధ్యను।
శంక లేక ఏలుచున్న। శ్రీపతి భద్రాచల నివాసా॥

51) రాముని వారము మాకేమి - ఆనందభైరవి - ఆది

ప॥ రాముని వారము మాకేమి విచారము॥
అప॥ స్వామి నీదే భారము దాశరథీ నీవాధారము॥
చ॥ తెలిసి తెలియ నేరము మాదేవునిదే యుపకారము।
తలచిన శ్రీరాము మది పులకాంకురపూరము॥
చ॥ ఘోరాంధకారము సంసారము నిస్సారము।
శ్రీరాముల యవతారము మది చింతించుట వ్యాపారము॥
చ॥ ఎంతెంతో విస్తారము అవతల యొయ్యారము।
ఎంతో శృంగారము మా సీతేశుని యవతారము॥
చ॥ ఇతరుల సేవకోరము రఘుపతినే నమ్మినారము।
అతి రాజసుల జేరము మా రాముని దాసులైనాము॥

52) తరలిపోదాము చాలా దయయుంచండి - ఆనందభైరవి - ఆది

ప॥ తరలిపోదాము చాలా దయయుంచండి యిక।
మరలి జన్మకు రాము మదిలో నుంచండి॥
చ॥ బార్లుగట్టి భక్తవరుల భజనలుచేయగను మూడు।
ఏర్లు కలిసినట్టి దారి నెరిగి వేగముగ॥
చ॥ సోహంబనెడి కత్తి చేగొని అట్టే।
మోహ పాశముల నెల్ల మొదటనే ద్రుంచి॥
చ॥ ఈషణ త్రయములెల్ల ఇలలోనే డించి సం-।
తోష సాగరంబునందే సంచరించుచును॥
చ॥ తారక మంత్రౌషధ ధారలు గ్రోలి ఏపు-।
మీరగాను మోక్షపదవి హెచ్చనుచు గాంచి॥
చ॥ ఆరు కమలములమీద అద్భుతమైన సహ-।
స్రార కమలమందు జేరి సంతసించుచు॥
చ॥ చక్కని భద్రాద్రిరామ స్వామి కృపను పెం-।
పెక్కిన రామదాసులని పేరు గాంచినారము॥

53) కలియుగ వైకుంఠము భద్రాచల - ఆనందభైరవి - త్రిపుట

ప॥ కలియుగ వైకుంఠము భద్రాచల నిలయము।సేవింతము సేవింతము॥
అప॥ అలివేణులారా మీ రానందముగ వేగ। విలసితమైనట్టి వేడుక చూడరె॥
చ॥ కాంచన సౌధముము మానికములు మించిన దూలములు।
వజ్రములు చెక్కించిన స్తంభములు। పగడములని భ్రమియించు ద్వారములు।
అంచయానమది యెంచలేరుగదె। ముంచి పచ్చలు కూర్చిన వాకిళ్ళు॥
చ॥ బంగారు గోపురముల దేవళముల వెలుగు మాణిక్యములు।
భేరి మృదంగాది నాదములు। భాగవతుల సంకీర్తనములు।
రంగైన కళ్యాణమంటపములు। శృంగారమేమని చెలియ విన్నవింతు॥
చ॥ తీరైన పురవీధులు సొగసైన కోనేరులు సోపానములు।
సకల ఫలతరువులు పవనములు। నదులు ఋషిగంధర్వ నివాసములు।
సరసిజాక్ష వినవే గోదావరి స్నానము। సంపత్కరమై యొప్పించు॥

చ॥ చక్కని స్త్రీపురుషులు పట్టణమునందు పిక్కటిల్లగ వింతలు।
బ్రాహ్మణులు మక్కువతో పూజలు।వేదశాస్త్రతార్కిక వైష్ణవులు।
గ్రక్కున వారిని కన్నుల జూచిన।ఎక్కువైన పుణ్య మేమని తెలుపుదు॥
చ॥ వామాక్షులాడగను సీతతో హేమపీఠమున సంపూర్ణకళలు।
మోమున వెలుగగ పరివారములు।ప్రేమతో గొలువగను భద్రాద్రి।
రామదాసునేలు స్వామియైన శ్రీ-।కోదండరాము నివాసము॥

54) ఏటికి దయరాదు శ్రీరాములు - ఆనందభైరవి - ఆది

ప॥ ఏటికి దయరాదు శ్రీరాములు నన్ను।ఏమిటికి రక్షింపవు శ్రీరాములు॥
చ॥ పరులను వేడను శ్రీరాములు నీకే।కరములు జాచితి శ్రీరాములు॥
చ॥ పండ్రెండేడ్లాయెనే శ్రీరాములు బంది-।ఖానలో యున్నాను శ్రీరాములు॥
చ॥ అర్థము తెమ్మనుచు శ్రీరాములు।అరికట్టుచున్నారు శ్రీరాములు॥
చ॥ తానీషా జవాన్లు శ్రీరాములు నన్ను।తహశీలు చేసేరు శ్రీరాములు॥
చ॥ ముచ్చటాడ వేమి శ్రీరాములు నీవు।ఇచ్చే అర్థములిమ్ము శ్రీరాములు॥
చ॥ నీచే గాకున్నను శ్రీరాములు మా-।తల్లి సీతమ్మ లేద శ్రీరాములు॥
చ॥ మా తల్లి సీతమ్మకైన శ్రీరాములు నే-।మనవి చెప్పుకొందునయ్య శ్రీరాములు॥
చ॥ ఆశించిన దాసుని శ్రీరాములు నీకు।పోషించు భారము లేదా శ్రీరాములు॥
చ॥ నిను నమ్మినానయ్య శ్రీరాములు।గట్టిగ నా నెమ్మదిలో శ్రీరాములు॥
చ॥ వెడలిటు రారేమి శ్రీరాములు మీకు।విడిది భద్రాచలమా శ్రీరాములు॥
చ॥ వాసిగ భద్రాద్రి శ్రీరాములు రమ-।దాసుని రక్షింపు శ్రీరాములు॥

55) భారములన్నిటికి నీవెయనుచు నిర్భయుండనై - ఆనందభైరవి - త్రిపుట

ప॥ భారములన్నిటికి నీవెయనుచు నిర్భయుండనై యున్నానురా శ్రీరామా॥
అప॥ దారి తప్పక నీవు దరివని ధైర్యము తోచినదిరా శ్రీరామా॥
చ॥ అతి దుష్కృతముల నెన్నో నే చేసితిని।అయిన మరేమాయెరా రామా।
పతితపావనుడను బిరుదువహించిన నీ-।ప్రఖ్యాతి విన్నానురా శ్రీరామా॥
చ॥ ఏరీతినైన నే నిన్ను నమ్మియున్నాడ న-।న్నేలుకొనుట కీర్తిరా రామా।
నేరను నేరము లెంచి చూచుటకు।నే నెంతవాడనుర శ్రీరామా॥
చ॥ మును నిను జేరి కృతార్థులైన వారి-।ముచ్చట విన్నానురా రామా।
విని విననట్లున్నావేమిరా పలుమారు।విన్నవించ నేరనుర శ్రీరామా॥
చ॥ శరణన్న వారి రక్షణచేయు బిరుదు।నిశ్చయమై నీకున్నదిర రామా।
మురిపెముగా నన్నిటికి నేపట్టినది।మునగ కొమ్మ గాదురా శ్రీరామా॥
చ॥ బహువిధముల నిన్ను ప్రస్తుతించమని।బ్రహ్మ వ్రాసినాడురా రామ।
విహితజనముల లోనే నెవ్వడోయని।వేరుచేయక బ్రోవరా శ్రీరామా॥
చ॥ వాసిగ భద్రాచలేశుడవని చాల।వర్ణించు చున్నానురా రామ।
భాసురముగ రామదాసు నేలునట్టి।భావముగన్నానురా శ్రీరామా॥

56) ఎటుబోతివో రామ యెటు బ్రోతువో - ఆనందభైరవి - ఆది

ప॥ ఎటుబోతివో రామ యెటు బ్రోతువో రామ॥
చ॥ ఎటుబోతివో నిన్ను వేడుకొంటే।కటాకటా నేడు నాకనుల జూతామంటే॥
చ॥ అంధకారమువంటి బంధిఖానలో నున్న।నింద బాపవదేల మ్రొక్కెద స్వామి॥
చ॥ పాపము లన్నియు యెడబాసే దొరవు నీవు।ఆపద దీర్చి నన్నాదుకొమ్మంటి స్వామి॥
చ॥ తానీషాగారు వచ్చి సరి తీర్పు జేసెదరు।పన్నులపైకము బంపి బందిఖామా వదిలించు॥
చ॥ అపరాధినని చాల నుతిచేసి మొరలిడగ।నెపమెంచి విడిచేవు నేరములు తలచి॥
చ॥ అప్పులవారొచ్చి యరికట్టుచున్నారు।ఒప్పుకోబడునని చెప్పక దాగినావు॥
చ॥ నీవు భద్రాచల నిలయుడవయ్యు రామ।బ్రోవుమయ్య రామదాసు నేలెడిస్వామి॥

57) ఎందుకు కృపరాదు శ్రీరామ - ఆనందభైరవి - త్రిశ్ర ఏక

ప॥ ఎందుకు కృపరాదు శ్రీరామ। నేనేమి చేసితినయ్య శ్రీరామ॥

చ॥ గతి నీవే యనుకొంటి శ్రీరామ నా-। వెత మాన్పవయ్య శ్రీరామ॥

చ॥ చేపట్టి రక్షించవేల శ్రీరామ। నా ప్రాపు నీవేనయ్య శ్రీరామ॥

చ॥ అయ్యయ్యో నా నేరమేమి శ్రీరామ నా-। కుయ్యాలింపవయ్య శ్రీరామ॥

చ॥ ఇంక నీ దయ రాకుంటె శ్రీరామ నా-। సంకట మెటుతీరు శ్రీరామ॥

చ॥ ఏండ్లు పండ్రెండాయెనే శ్రీరామ నీ-। కండ్లకు పండుగె శ్రీరామ॥

చ॥ వాసియౌ భద్రాద్రి వాస శ్రీరామ రామ(-)। దాసుని విడువకు శ్రీరామ॥

58) రామనామమే జీవనము అన్యమేమిరా - ఆనందభైరవి - త్రిపుట

ప॥ రామనామమే జీవనము అన్యమేమిరా కృపావనము।
రామరామ సుధామధురము అది ఏమరక భజియించు మాకిక॥

చ॥ శ్రీల మేలుభయానకము రఘువీరుల పేరే పానకము।
పాలు మీగడ జారుతేనియ పాలకన్నను మేలిమైనది॥

చ॥ ఈ రసము లెల్ల నీరసము రఘువీరుని కథలెల్ల పాయసము।
సారెకు మాకు చేకూరెను ఆకలితీరి తృష్ణ చల్లారెను॥

చ॥ ఘోర భవసింధుతారకము హృదయారి వర్గ నివారకము।
సారమౌ ఘనసార కదళీఫలసార సౌఖ్యమా పారము శ్రీ॥

చ॥ సుందర శ్రీరాములు రఘునంద నాంఘ్రి సరోజములు।
చెంది బ్రహ్మానంద రావము అందరికి నింపొంద జేసిన॥

చ॥ భాసమాన శుభకరము నిజదాస లోకవశీకరము।
భూసుత హితుడైన భద్రాచలవాసుడై రామదాసు నేలిన॥

59) రామా నీ చేతేమిగాదుగా - ముఖారి - ఆది

ప॥ రామా నీ చేతేమిగాదుగా। సీతా భామకైన చెప్పరాదా శ్రీ॥

అప॥ సామాన్యులు నన్ను సకల బాధలు బెట్ట। నా మొరాలకించి నీ మోమైన జూపవేమి॥

చ॥ శర చాపముల శక్తి తప్పెనా నీ-। శౌర్యము జలధిలో జొచ్చెనా।
కరుణమాలిపైకము తెమ్మనుచు భక్త-। వరుల బాధింప నీ ధైర్య మెక్కడబోయె॥

చ॥ శంఖ చక్రములు పట్టినందుకు దాస జనుల। రక్షింపవ దెందుకు పంకజాక్ష భక్త-।
పరిపాలన లేద బింకము। లేని ఈ పొంకము లేలయ్య॥

చ॥ తల్లితండ్రి నీ వనుకొంటిని నాయుల్లములో। నెర నమ్మియుంటిని కల్లరి-।
జనులు కారుబారుచేయ। చల్లని కృప యిపుడు నాపై చల్లవైతివయ్యయ్యో॥

చ॥ ఇంటివేల్పువనుకొంటిని నీవంటి దైవము। లేదనుకొంటిని వొంటిగా పైకము।
ఒప్పించమనియంటె వెంట। నంటి నా జంటగ రావైతివి॥

చ॥ అద్రిజ వినుత నామ శ్రీరామ ఆశ్రితులనే। మరచితివా భద్రశైలమందు వెలసి।
భక్తుడైన రామదాసు భక్తి తెలిసి। బ్రోవకున్న భావజ జనక దిక్కెవరు॥

60) అయ్యయ్యో నీవంటి అన్యాయ దైవము - ముఖారి - త్రిపుట

ప॥ అయ్యయ్యో నీవంటి అన్యాయ దైవము। నెయ్యెడ గాననయ్య శ్రీరామయ్య॥

అప॥ ఇయ్యెడ నేను కుయ్యాడిన ఆలకించ। వయ్యయ్యో యేమందు అయ్యా రామచంద్ర॥

చ॥ ఎంతని వేడుదు ఎంతని పాడుదు। ఎంతని దూరుదు ఏమిసేతు రామ।
సుంతైనగాని నీ అంతరంగమదేమో। వింత కరుగదు ఎంతో నమ్మినందుకు॥

చ॥ శరణన్న జనముల బిర బిర బ్రోచేటి। బిరుదు గలిగినయట్టి దొరవని నే నీ-।
మరుగు జొచ్చినందు కరమర జేయుట। పరువే కరుణింప బరువే హరి హరి॥

చ॥ కామిత మందార కలుష విదూర। తామసమేల తాళజాలనురా నీ-।
మోము జూపుము స్వామి భద్రాచల। రామదాసుని ప్రేమ రయమున నేలుము॥

61) రామరామ నీవేగతిగద సంరక్షణంబు సేయ - ముఖారి - ఆది

ప॥ రామరామ నీవేగతిగద సంరక్షణంబు సేయ-।
వేమందు హా దైవమా నీ మనసింత కరుగదాయె శ్రీ॥

చ॥ పుడమిలోన నావంటి యభాగ్యుడు । పుట్టడింక నంటి రామ ।
విడువబోకుమయా యని మున్నే । విన్నవించుకొంటినయ్యా రామ ॥

చ॥ ఎన్ని విధంబుల పిలచిన పలుకవు । ఏమదృష్టమంటి రామ ।
ఎన్నరాని వైవశ్యత వేదన- । కెట్లు తాళుకొందు రామ ॥

చ॥ న్యాయమటయ్యా మ్రొక్కెద నామొర । యాలకించి రావు రామ ।
శ్రీయుతముగ నిను నమ్మిన దాసుల । కోర్కెల నొసగినావు రామ ॥

చ॥ స్వామి నేను నీవాడను నాయెడ । చలము సేయకయ్యా రామ ।
ప్రేమ మీరగను నిను కొనియాడెద । మోము జూపవయ్యా రామ ॥

చ॥ నేమ మొప్ప భద్రాచల మందిర । నిన్ను నమ్మలేదా రామ ।
ప్రేమజూడు నీబంటును శ్రీరామ(-) । దాసు నేలరాదా రామ ॥

62) రామ రామ రామ రామ శ్రీరామ - ముఖారి - ఆది

ప॥ రామ రామ రామ రామ శ్రీరామ ॥

చ॥ రామ రామ యని వేమరు నామది । ప్రేమమీర నిను పిలిచిన పలుకవు ॥

చ॥ తలచినపుడె చాల ధన్యుడనైతిని । పిలచిన పలుకవు పీతాంబరధర ॥

చ॥ తిలకము దిద్దిన తీరైన నీమోము । కలనైన చూపవు కౌస్తుభ భూషణ ॥

చ॥ శంఖచక్రము లిరువంకల మెరయగ । పొంకముతో నావంక జూడవేమి ॥

చ॥ పరమ పురుష భద్రగిరి రామదాసుని । కరుణనేలుమని శరణని వేడితి ॥

63) పాలయమాం జయ రామ జయ - ముఖారి - ఆది

ప॥ పాలయమాం జయ రామ జయ । భద్రాద్రీశ్వర రామ ॥

చ॥ కమలా వల్లభ రామ । కబంధ సంహార ॥

చ॥ పరమాత్మవే శ్రీరామ జయ । భక్తవరద సీతారామ ॥

చ॥ కమలానాయక రామ జయ । కమనీయాసన రామ ॥

చ॥ కంబుగ్రీవ రామ జయ । కార్ముక పాణే రామ ॥

చ॥ కరిరాజ ప్రియ రామ జయ । కౌస్తుభవక్ష రామ ॥

చ॥ కౌస్తుభ భూషణ రామ జయ । కంజాత నేత్ర రామ ॥

చ॥ కాళీయ శిక్షక రామ జయ । కంబ వినాశన రామ ॥

చ॥ కరుణాంతరంగ రామ జయ । కనకాంబరధర రామ ॥

చ॥ కస్తూరి తిలక రామ జయ । కందర్ప జనక రామ ॥

చ॥ దశరథ నందన రామ జయ । దైత్య వినాశన రామ ॥

చ॥ శరధి బంధన రామ జయ । చారు సద్గుణ రామ ॥

చ॥ అఖండరూప రామ జయ । అమిత పరాక్ర రామ ॥

చ॥ అపరిఛిన్న రామ జయ । అంతర్యామి రామ ॥

చ॥ అనాధ బంధో రామ జయ । ఆత్మరక్షక రామ ॥

చ॥ అక్రూరవరద రామ జయ । అంబరీష వరద రామ ॥

చ॥ అయోధ్యవాస రామ జయ । అజ్ఞాన నాశన రామ ॥

చ॥ సీతాహృదయ విహార జయ । కుత్సిత మానవ దూర ॥

చ॥ పరమానంద విహార జయ । పాలక భద్రవిహార ॥

చ॥ సాధుపోషణ రామ జయ । సజ్జన సులభ రామ ॥

చ॥ సామగాన ప్రియ రామ జయ । సహస్రబాహో రామ ॥

చ॥ సనకాది వంద్య రామ జయ । సదానంద రామ ॥

చ॥ నిత్యానంద రామ జయ। నిర్మలచిత్త రామ॥

చ॥ నిర్వికార రామ జయ। నిగమగోచర రామ॥

చ॥ నీరజ నాభ రామ జయ। నిష్ప్రపంచ రామ॥

చ॥ నిత్య మహోత్సవ రామ జయ। నిజదాస ప్రియ రామ॥

చ॥ వీరరాఘవరామ జయ। విజయార్చిత రామ॥

చ॥ భద్రాచలపతి రామ జయ। పతితపావన రామ॥

చ॥ పాండవపక్ష రామ జయ। పాపవినాశన రామ॥

చ॥ పాహిరఘూత్తమ రామ జయ। పరమదయాళో రామ॥

చ॥ రాగ రహిత రామ జయ। రామదాసావన రామ॥

64) జానకి రమణ కల్యాణ సజ్జన - కాపీ - త్రిపుట

ప॥ జానకి రమణ కల్యాణ సజ్జన। నిపుణ కల్యాణ సజ్జన నిపుణ॥

చ॥ ఓనమాలు రాయగానే నీ నామమే తోచు। నీ నామమే తోచు శ్రీరామా॥

చ॥ ఎందు జూచిన నీదు చందమే గానవచ్చు। అందమె గానవచ్చు శ్రీరామా॥

చ॥ ముద్దు మోమును చూచి మునులెల్ల మోహించిరి। మునులెల్ల మోహించిరి శ్రీరామా॥

చ॥ దుష్టులు నినుజూడ దృష్టి తాకును ఏమో। దృష్టి తాకును ఏమో శ్రీరామా॥

చ॥ ఎన్ని జన్మలెత్తిన నిన్నే భజింప నీవే। నిన్నే భజింప నీవే శ్రీరామా॥

చ॥ ముక్తినే నొల్ల నీదు భక్తి మాత్రము చాలు। భక్తి మాత్రము చాలు శ్రీరామా॥

చ॥ రాతి నాతిగ జేసె నీ తిరువడిగళె కాదా। నీ తిరువడిగళె కాదా శ్రీరామా॥

చ॥ నారదాది మునులు పరమపద మందిరిగద। పరమపద మందిరిగా శ్రీరామా॥

చ॥ నిత్య స్వరూపముగ ప్రత్యక్షమై నావు। ప్రత్యక్షమై నావు శ్రీరామా॥

చ॥ భద్రాచల నివాస పాలిత రామదాస। పాలిత రామదాస శ్రీరామా॥

65) పావన రామ రామ సుధారస - కాపీ - ఆది

ప॥ పావన రామ రామ సుధారస। పానము జేసేదెన్నటికో।
సేవించియు శ్రీహరి పాదంబులు। చిత్తమునుంచే దెన్నటికో॥

చ॥ దాసులగని సంతోషమ్మున తన। దాసోహమ్మను టెన్నటికో।
భూసుతకును నతి ప్రాణప్రదంబగు। పురుషోత్తము గనుటెన్నటికో॥

చ॥ చంచల గుణములు మాని సదా ని-। శ్చలమతి నుండేదెన్నటికో।
పంచ తత్వములు తారక నామము। పఠియించుట నా కెన్నటికో॥

చ॥ ఇనవంశాంబుధి చంద్రుడు కృప ని-। ష్టార్థము లొసగే దెన్నటికో।
కనకచేలు కరుణాలవాలుని। కన్నుల జూచే దెన్నటికో॥

చ॥ వంచన లేకను భద్రాద్రీశుని। వర్ణన చేసేదెన్నటికో।
అంచితముగ రామదాసుడ ననుకొని। ఆనందించే దెన్నటికో॥

66) దినమే సుదినము సీతారామ స్మరణే - కాపీ - త్రిపుట

ప॥ దినమే సుదినము సీతారామ స్మరణే పావనము॥

చ॥ ప్రీతినైనా ప్రాణభీతినైనా కలిమి। చేతనైనా మిమ్మే తిరుగ తలచిన ఆ-॥

చ॥ అర్థాపేక్షకు దినము వ్యర్థముగాకుండ। సార్థకముగా మిమ్ము ప్రార్థన చేసిన ఆ-॥

చ॥ నిరతము మెరుగు బంగారు పుష్పముల రఘు-। వరుని పదముల నమర పూజించిన ఆ-॥

చ॥ మృదంగ తాళము తంబురశ్రుతి గూర్చ। మృదు రాగము కీర్తన పాడినను విన్న ఆ-॥

చ॥ ఘనమైన భక్తిచే పెనగొని యే వేళ। మనమున శ్రీరాముని చింతించిన ఆ-॥

చ॥ భక్తులతో ననురక్తిని గూడుక। భక్తి మీరగను భక్తవత్సలు పొగడగా॥

చ॥ దీనశరణ్య మహానుభావ గానలోల। నను కరుణింపుమని కొలుచు ఆ-॥

చ॥ వాసిగ శ్రీహరిదాసుల గూడుకొని। వాసుదేవు వాంఛతోను పాడెడి ఆ-॥

చ॥ అక్కరతోడ భద్రాచలమునను। చక్కని సీతారాములను చూచిన ఆ-॥

67) దక్షిణాశాస్యం గురు వందే - రుద్రప్రియ - ఝంపె

ప॥ దక్షిణాశాస్యం గురు వందే దక్షిణాశాస్యం॥

చ॥ దక్షధ్వర దాక్షాయనీ వరం॥

చ॥ ఆనంద మూర్తిం స్వానంద స్ఫూర్తిం॥

చ॥ వటమూలవాసం కుటిల నిరాసం॥

చ॥ శశిఖండ మౌళిం శంకర కేళిం॥

చ॥ అరుణాచలేశం కరుణా నివేశం॥

చ॥ అజ్ఞాన హరణం ప్రజ్ఞా వితరణం॥

చ॥ సర్వాత్మ రూపం శర్వామ రూపణం॥

చ॥ శ్రీసుందరేశం భాసురమీశం॥

చ॥ పుస్తక పాణిం స్వస్తిద వాణిం॥

చ॥ లలాటనేత్రం లలితా కళత్రం॥

చ॥ భద్రాచలేశం భక్తార్తినాశం॥

68) నందబాలం భజరే బృందావన - మణిరంగు - త్రిపుట

ప॥ నందబాలం భజరే బృందావన వాసుదేవం॥

చ॥ జలజసంభవాది వినుత చరణారవిందం।
లలిత మోహన రాధావదన నళిన మిళిందం॥

చ॥ నిటలతటస్ఫుట కుటిల నీలాలక బృందం।
ఘటిత శోభిత గోపికాధార మకరందం॥

చ॥ గోదావరీ తీరవాస గోపికా కామం।
ఆదిత్యవంశాబ్ధిసోమం భద్రాద్రి శ్రీరామం॥

69) నిను పోనిచ్చెదనా సీతారామ - మధ్యమావతి - త్రిపుట

ప॥ నిను పోనిచ్చెదనా సీతారామ। నిను పోనిచ్చెదనా సీతారామ॥

అప॥ నిను బోనిచ్చెదనా నన్ను రక్షింపక ఏ-।మైనగాని నా కనులాన శ్రీరామ॥

చ॥ రట్టుసేసెద అనిన్ను అరికట్టుదు నింక మొర-।పెట్టుకోరా దిక్కు కలిగితే।
గట్టిగ నీపద కమలము లెప్పుడు। పట్టి నామదిలో గట్టిగయుందును శ్రీరామా॥

చ॥ పడి పడి మీవెంట పడి తిరుగ నెంతో। జడియను నీవెందు జరిగెదవురా రామ।
తడయక నీ తల్లి తండ్రులు వచ్చినగాని। విడిచిపెట్టిన నీ కొడుకునురా శ్రీరామా॥

చ॥ మావాడని మొగమాటము లేక నే-।సేవజేసి రవ్వ సేయుదురా రామ।
నీవు భద్రాచల నిలయుడవై నన్ను। కావుమయ్యా రామదాస పోషక శ్రీరామా॥

70) రామా నను బ్రోవగరాదా - మధ్యమావతి -త్రిపుట

ప॥ రామా నను బ్రోవగరాదా - ననుగన్న సీతా-। భామామణికైనను జాలి - లేదా నామీద శ్రీ-॥

చ॥ రామయ్యా నీకిది మరియాదా రక్షించు భా-। రమే మీకు లేదా శ్రీభద్రాచల-।
ధామ సుంతైన నెనరు తలపున।ప్రేమనుంచరాదా నాతో వాదా॥

చ॥ నీలోన జగములుండుగాక నీవు। లీలతో జగములో వుందువుగాక।
ఏలాగ తాళుదు నెందాక నను బ్రోవవు। ఈలాగుండుట పరాకా ఎంత వేడితి॥

చ॥ ఈనాటికెంతో సులభముగ నీవను పెన్ని-। ధానము దొరికెను మాకు చేసిన పుణ్య-।
మాన నాకన్ను లాన పరదైవాలను మ్రొక్కె-। దనా బరువైనానా నీవాడనుగానా శ్రీ-॥

చ॥ ఈ సమయమున రామదాస పోషక చిద్వి-। లాస భద్రాచలవాస తెలిసి కృప-।
చేసి రక్షింప ప్రయాసా శ్రీరామ। గాసి మాన్పి బ్రోవకుండుటిది మేలా శ్రీ-॥

71) ఓ రఘువీరా యని నే పిలచిన - మధ్యమావతి - ఆది

ప॥ ఓ రఘువీరా యని నే పిలచిన। నో హో యనరాదా రామ।
సారెకు వేసరి నామది యన్యము। చేరదు యేరా ధీర రామ॥

చ॥ నీటచిక్కి కరి మాటికి వేసరి। నాటక ధర నీ పాటలు బాపగ।
మేటి మకరితల మీటికాచుదయ। యేటికి నాపై నేటికి రాదో॥
చ॥ మున్ను సభను నాపన్నత వేడుచు। నిన్ను కృష్ణయని ఎన్నగ ద్రౌపది।
కెన్నో వలువలిడి మన్నన బ్రోచిన। వెన్నుడ నామొర వింటివొ లేదో॥
చ॥ బంటునై తినని యుంటె పరాకున। నుంటివి ముక్కంటి వినుత నామ।
జంట బాయకను వెంట నుండుమని। వేడితి భద్రాచలవాస॥

72) రామ సుధాంబుధి ధామ - మధ్యమావతి - త్రిపుట

ప॥ రామ సుధాంబుధి ధామ రామ నాపై। ఎందుకు దయరాదుర శ్రీసీతా॥
అప॥ వేమారు వినయముతో వివరించితే। నా మనవి వినవేమిరా॥
చ॥ మక్కువ నేనెంతో బ్రతిమాలుకొన్న నీ-। మనసు కరుగదేమిరా రామ।
నిక్కమూ తల్లి తండ్రి నీవని నెర-। నమ్మియున్నానురా రామ।
దిక్కు నీవని యున్న దయజూడవిక మాకు। దిక్కెవరున్నారురా రామ।
ఎక్కడ నున్నావొ నామొరాలకించ। నింత పరాకా రామ॥
చ॥ ప్రతి దిన ముదరపోషణచేయుటే దొడ్డ। వ్రతమని తిరిగితిరా రామ।
మతిలేని ధనికులే గతియని దిన దినము। స్తుతి సేయసాగితిరా రామ।
సతతము మాయ సంసారము నమ్మి దు-। ర్గతినొంద నేనుంటిరా రామ।
పతితపావన చాల వెతలనొంది వచ్చితి। గతిజూపి రక్షించరా రామ।
చ॥ నీ పాదసేవ జేసిన సజ్జనులకు ఏ-। పాపము లంటవుగా రామ।
తాపత్రయముల మాన్పి నను నీ దరి జేర్చి-। కాపాడ వదేమిరా రామ।
ఈ పట్ల రక్షించి కాపాడకున్న నే-। నెవరివాడ నౌదురా రామ।
ఆపద్బాంధవ భద్రాద్రిరామదాసుడ। నుగ నన్నేలుకోరా రామ।

73) ఓ రఘునందన రారా రాఘవ - కానడ - ఆది

ప॥ ఓ రఘునందన రారా రాఘవ। శ్రీరఘునందన రారా రామ।
ఆశ్రిత సముదయ మందార రామ। శ్రీరఘునందన రారా॥
చ॥ యాది యుంచుమీ నామీదను నీ-। కే దయ రావలె గాక రామ।
పాదములకు నే మ్రొక్కెద నాకు। ప్రత్యక్షము కారాదా రామ॥
చ॥ నీ కారుణ్యముతోను నేను। నిర్వహింపతలచెదను రామ।
నీకే మరులు కొన్నాను నీ। నిద్దంపుమోము చూచెద రామ॥
చ॥ సరసిజభవనుత శౌరి నీ-। సరి దైవములిక యేరి రామ।
శరణంటిని నే నిన్నే గోరి। శర జాల శరాసనధారి రామ॥
చ॥ సతతము నామదిలోను నిన్ను। సంస్మరింప తలచెదను రామ।
గతి నీవని నమ్మినాను యే-। గతి బ్రోచిన నీవేను రామ॥
చ॥ వర భద్రాద్రి నివాస భా-। వజ శతకోటి విలాస రామ।
పరమానంద వికాసా। పరిపాలిత శ్రీరామదాస॥

74) పాలయమాం రుక్మిణీ నాయక - శ్రీ-ఆది

ప॥ పాలయమాం రుక్మిణీ నాయక - భక్త కామితదాయక।
నీలవర్ణ తులసీ వనమాల - నిరుపమశీల బృందావనలోల॥
చ॥ కనకాంబరధర కమనీయ విగ్రహ - కాళీయ మదనిగ్రహ।
సనకాది సన్నుత చరణారవింద - సచ్చిదానంద గోవింద ముకుంద॥
చ॥ గోపవేషధర గోవర్ధనోద్ధార - గోకులకలహంస।
పాపాంధకార దివాకర శ్రీకర - తాపసమానస సారస హంస॥
చ॥ నీలాంబరధర నిత్య నిర్వికార - నిగమాంత సంచార।
బాలార్కకోటి ప్రకాశవిలాస - రామదాస హృదయాబ్జ నివాస॥

75) రామ రామ శ్రీరామ రామ - ఖమాచ్ - ఆది

ప॥ రామ రామ శ్రీరామ రామ రామ యనరాదా మనసా।
కామిత ఫలదుండగు శ్రీ సీతాకాంతుని గనరాదా మనసా॥

చ॥ సలలితముగ రఘువరునకు సింహాసన మియ్యగరాదా మనసా।
నళిన భవాభవ పరివేష్ఠితు ధ్యానము సేయగ రాదా మనసా॥

చ॥ బలుడౌ రాముని రమ్మని యావాహన సేయగరాదా మనసా।
వెలయగ పాద్యము శ్రీ భద్రాచల భవనున కీరాదా మనసా॥

చ॥ ఆదిత్యార్చితుడగు శ్రీరామునికి అర్ఘ్యం బీయగరాదా మనసా।
వేదవేద్యునకు ఆగమోత్తమునకు। వస్త్రము లియ్యగరాదా మనసా॥

చ॥ నాదస్వరూపుని కర్ధమోయని స్నాన మొనర్పగరాదా మనసా।
పాదార్చిత భూవిభునకు అద్భుత। వస్త్రము లియ్యగ రాదా మనసా॥

చ॥ భూతదయాధిపునకు నీవెపు డుపవీతం బియ్యగరాదా మనసా।
ఖ్యాతిగ దశరథ సుతునకు శ్రీ గంధం బిపుడీయగరాదా మనసా॥

చ॥ కేతకి కుసుమములు జాలును నీకివె యని యనరాదా మనసా।
శ్రీ తులసీదళములుగొని నీ వాశ్రిత వరునికీ రాదా మనసా॥

చ॥ కపిల ఘృతంబున ధూప దీపంబులు। గావింపగరాదా మనసా।
నృపసత్తమునకు దీపారాధన। మిపుడీయగరాదా మనసా॥

చ॥ తపసుల పాలిటి వానికి నైవేద్యము సేయగరాదా మనసా।
కృపణ విరోధికి తాంబూలంబులు। ఇపుడే ఈయగరాదా మనసా॥

చ॥ నృత్యగీత వాద్యంబుల నాతని। తృప్తుచేయగరాదా మనసా।
చిత్తజ జనకుని మత్తత లేకను। హత్తియుండ రాదా మనసా॥

చ॥ మెత్తని శయ్యకు మేలగు దిండ్లను। నొప్పుగ నీరాదా మనసా।
ఎత్తరినై నను మరువక శ్రీహరి। భక్తి సలుపరాదా మనసా॥

చ॥ రాముడు కొలువై యుండెడు వేళ పరాకు చెప్పరాదా మనసా।
రాముని నామ మేమరకెప్పుడు వేమరు తలుపగ రాదా మనసా॥

చ॥ రామదయాళో సీతా హృత్కామ యనరాదా మనసా।
శ్రీ భద్రాచలధామ శ్రీరామ యనరాదా మనసా॥

76) రామ జోగిమందు కొనరే - ఖమాచ్ - ఆది

ప॥ రామ జోగిమందు కొనరే ఓ జనులారా॥

అప॥ రామజోగి మందుకొని -ప్రేమతో భుజియించుడన్న।
కామక్రోధ లోభమోహ - ఘనమైన రోగాలకు మందు॥

చ॥ కాటుక కొండలవంటి - కర్మములెడబాసే మందు।
సాటిలేని జగమునందు - స్వామిరామ జోగిమందు॥

చ॥ వాదుకు చెప్పినగాని - వారి పాపములు గొట్టి।
ముదముతోనే మోక్షమిచ్చే - ముద్దు రామజోగిమందు॥

చ॥ ముదముతో భద్రాద్రియందు - ముక్తిని పొందించే మందు।
సదయుడైన రామదాసు - ముదముతోసేవించే మందు॥

77) వందనము శ్రీరఘునాయక ఆనందము ఖమాచ్ - త్రిపుట

ప॥ వందనము శ్రీరఘునాయక ఆనందము రఘునాయకా॥

చ॥ ఎవరే మాన్నాను రఘునాయకా। నే వెరువజాల రఘునాయకా।
నవనీతచోర నీ నామమె గతి యని। నమ్మితి రఘు నాయకా॥

చ॥ మన్ననతో శ్రీరఘునాయకా నా-। మనవి వినుమా రఘునాయకా।
సన్నుతింపజాల తండ్రి। సరసిజదళ నేత్ర నిన్ను రఘునాయకా॥

చ॥ చపలచిత్తుడ రఘునాయకా నన్ను । చేపట్టుమి రఘునాయకా ।
విపరీత గుణముల నిడుమల । పడితిని ఉపాయ మెరుగను రఘునాయకా ॥
చ॥ దాసపోషక రఘునాయకా నీవు । దాతవు రఘునాయకా ।
వాసిగ భద్రాచల రామ । దాసుని ఆసతీర్పుము రఘునాయకా ॥

78) రామహో సీతా రామహో - కేదారగౌళ - ఆది

ప॥ రామహో సీతా రామహో । రామహో సీతా రామహో ॥
చ॥ రామహో శరణన్న నా మొరాలించి రావవు ।
ప్రేమ లేదు గదరా నా దుష్కర్మమేమొ తెలియదాయె ॥
చ॥ మ్రొక్కి నిన్ను వేడగ నా దిక్కు జూడవేమి సేతు ।
చక్కనయ్య నాయందు ఎక్కడి వైరము పుట్టె ॥
చ॥ ఎట్టకేలకైన నిన్ను గట్టిగనమ్మితి నేను ।
పెట్టుపోతలడుగ లేదు పట్టి మాటలాడగరాదా ॥
చ॥ నన్ను సంరక్షించుటది ఎన్నరాని బరువదేమి ।
మన్ననజేసి నేడు నా కన్నుల కెదురై వసింపు ॥
చ॥ దినము దినము నీచుట్టు దీనుడై నే తిరుగ గాను ।
కనికర మింతైన లేక కఠినుడవై నావు గదరా ॥
చ॥ సారెసారెకు నినువేడి ధారకుడవనుచు నమ్మి ।
కోరి నిలిచితేను నన్ను తేరిచూడ వేమిసేతు ॥
చ॥ చాలగ నమ్మితి రఘుస్వామి భద్రశైలవాసా ।
ఏలుకొనుము రామదాసు నెప్పుడేమరకుండ ॥

79) బిడియమేల నిక మోక్షమిచ్చి - కేదారగౌళ - ఆది

ప॥ బిడియమేల నిక మోక్షమిచ్చి నీ- । వడుగుదాటిపోరా రామా ।
తడవాయెను నే నోర్వలేను దొర- । తనము దాచుకోరా రామా ॥
చ॥ మురియుచు నీ ధర చెప్పినట్టు విన । ముచికుందుడ గాను రామా ।
అరుదు మీరలని తలచి ఎగురగా । హనుమంతుడగాను రామా ॥
చ॥ సరగున ముచ్చుల మాటలు విన జాంబవంతుడను గాను రామా ।
విర విర మీవలలోపడ నే నా - । విభీషణుడ గాను రామా ॥
చ॥ మాయలచేత వంచింప బడగనే । మహేశుడను గాను రామా ।
న్యాయము లేక నే నటు నిటు తిరుగను । నారదుండగాను ॥
చ॥ ఆయము చెడి హరి నిను గని కొలువను । అర్జునుండగాను రామా ।
దాయాదుండని మదిలో మురియను । దశరథుడను గాను రామా ॥
చ॥ గరిమతోడ మా సీతను గాచిన । గొప్పలు నే వింటి రామా ।
పరగ భద్రగిరి శిఖర నివాసా । పర బల సంహార రామా ॥
చ॥ నరహరి నను రక్షింపుమయా శ్రీ- । నారాయణరూపా రామా ।
మరచి నిదురలోనైనను మీ పద । సరసిజముల విడువ రామా ॥

80) మరువకను నీ దివ్యనామ స్మరణ - సురటి - త్రిపుట

ప॥ మరువకను నీ దివ్యనామ స్మరణమెప్పుడు చేయుచుంటిని ।
సత్కృపను ఇక వరములిచ్చెడి స్వామివనుచు ఎందునను మీ- ।
సరిగ వేల్పులు లేరటంచును మరి మరిగ నే చాటుచుంటిని ॥
చ॥ రాతి నాతిగ చేసినావు అజామిళునిపై కృప గలిగి ని- ।
ర్హేతుకంబుగ బ్రోచితివి ప్రహ్లాదుగాచితి వట సభను ద్రౌ- ।
పతికి చీరల నొసగితివి సుంతైన నాపై దయను చూపుము ॥
చ॥ లోకములు నీలోన గలవట లోకముల బాయవట నీవిది ।

ప్రకటముగ శ్రుతులెపుడు చాటుట పరమ సంతోషమున వింటిని।
ఇకను నీవే బ్రోవకున్నను ఎవరు నాకిక దిక్కు రామా॥

చ॥ దాసమానవ పద్మభృంగా దేవసంతత చిద్విలాసా-।
భాసా సీతామానసోల్లాస భద్రశైల నివాస శ్రీరామ।
దాసపోషక ఇంద్రనీల శుభాంగ పక్షితురంగ రామా॥

81) రామ నీ దయ రాదుగా పతిత పావన - శహన - త్రిపుట

ప॥ రామ నీ దయ రాదుగా పతిత పావన। నామమే నీ బిరుదుగా శ్రీరామ॥

అప॥ సామజ వరదా నిన్నేమని దూరుదు। ఏమి యదృష్టమో ఎంత వేడిన రావు॥

చ॥ ఈవు లుడుగ జాలగా శ్రీపాదసేవ మాకు పదివేలుగా రామ।
భావజనక నీ భావము తెలిసియు। నీవు దైవమనుచు నే నమ్మియున్నాను॥

చ॥ నీకే మరులు కొంటిగా నేనితరులకు లోనుగాక యుంటిరా రామా।
ఆకొన్నవాడవై యనవలసి యుంటిగాని। నీకు దయరాకున్నా నే నేమిసేయువాడ॥

చ॥ ప్రేమ నిబ్బరమాయెగా భద్రాచల-। రామాయని మేమో మాయెగా రామా।
భూమిజ నాయక నా స్వామి నీ వనుచు। కామించు రామదాసుని బ్రోవ॥

82) ఎక్కడి కర్మములడ్డుపడెనో ఏమి - కాంభోజి - త్రిపుట

ప॥ ఎక్కడి కర్మములడ్డుపడెనో ఏమిసేయుదునో శ్రీరామా।
అక్కట నా కన్నుల నెప్పుడు హరి నినుజూతునో శ్రీరామా॥

చ॥ ప్రకటమాయెను పాపము లెటుల బాధకోర్తును శ్రీరామా।
సకలలోక రాజ్యపదవికి ఎక్కువైన యట్టి శ్రీరామా॥

చ॥ పృథివిలోన పూర్వజన్మల పూజలింతేగా శ్రీరామా।
విధులు జరుపవలయు విషయవాంఛలు తలుపక శ్రీరామా॥

చ॥ మూడు నెలలాయె నీ మునుముందర నిల్వక శ్రీరామా।
ఎన్నడిట్లుండి రాఘవ నే నెరుగ ననుగన్నయ్యా శ్రీరామా॥

చ॥ కోరి భద్రాచలమున రాముని కొలుతునంటిని శ్రీరామా।
కోర్కెలొసగి రామదాసుని గనుగొని రక్షించమంటి శ్రీరామా॥

83) కట కట నీదు సంకల్ప - కాంభోజి - త్రిపుట

ప॥ కట కట నీదు సంకల్ప మెట్టిదో గాని। నే నెంతవాడనురా రామ॥

అప॥ నిటలాక్షుడు తొల్లి నీ మాయగనలేక। తటుకున నీ వల తగిలెను గనుక॥

చ॥ శరణన్న మునులను బిర బిర బ్రోచెడు। బిరుదు గలిగిన దొరవే ఓ రామ।
పరి పరి విధముల మొరలిడ వినక నన్నరమర చేసిన హరి నిన్నేమందు॥

చ॥ భావజ జనక నా భావమెరుగ వే ।వేగమున జూడవే ఓ రామ।
దేవాది దేవ దేవ దేవ దీనశరణ్య। నీవే దిక్కని నిక్కము నమ్మితి॥

చ॥ గీర్వాణనుత భద్రగిరివాస సర్వ యోగీశ్వరేశ్వర రామ ఓ రామ।
సర్వాత్మ రామదాస హృదయాబ్జ నిలయ। సర్వాధార పరాకేల రామా॥

84) రక్షించు రక్షించు - కాంభోజి - త్రిపుట

ప॥ రక్షించు రక్షించు రక్షించు రక్షించు। రామచంద్రా నన్ను రక్షింప వచ్చిరి।
శీఘ్రముగ కృప జూడు రామచంద్రా॥

చ॥ రావకార్య మేమొ రచ్చకు వచ్చెను। రామచంద్రా రాజ నన్ను రాజ వ్రణ।
రాపుచేసెదవేల రామచంద్రా॥

చ॥ కలకాలము నిన్ను కాంక్షించి వేడితి। రామచంద్రా యే ఫలముగాననైతి।
పాలించి బ్రోవవే రామచంద్రా॥

చ॥ ధర్మాత్ముడవని తలపోసితినయ్య। రామచంద్రా యింత నిర్మోహివగుట నే-।
నెరుగనైతిని రామచంద్రా॥

చ॥ పార్థివ ముఖ్య పౌరుషమంత శ్రీ-।రామచంద్రా నిన్ను ప్రార్థించి వేడెద।
పక్షముంచగదయ్య రామచంద్రా॥

చ॥ కరుణమారి భటులు కఠినోక్తులాడగ।రామచంద్రా నీ కరుణాకటాక్షము।
కానరాదాయెను రామచంద్రా॥

చ॥ ప్రేమ భద్రశైలధాముడవై నీవు।రామచంద్రా శ్రీరామదాసుని వేగ।
రక్షింప రావయ్య రామచంద్రా॥

85) రామునివారమైనాము - యదుకులకాంభోజి - ఆది

ప॥ రామునివారమైనాము।యితరాదుల గణన సేయము మేము॥

అప॥ ఆ మహామహుడు సహాయుడై।విభవముగా మమ్ము చేపట్ట॥

చ॥ యమకింకరుల జంకించెదము పూని।యమునికైన ధిక్కరించెదము।
అమరేంద్ర విభవము అది ఎంతమాత్రము।కమలజునైన లక్ష్యము సేయకున్నాము॥

చ॥ గ్రహగతులకు వెరువబోము మాకు।గలదు దైవానుగ్రహబలము।
ఇహపరములకు మాకిక నెవరడ్డము।మహిరామ బ్రహ్మ మంత్రము పూనియున్నాను॥

చ॥ రాముడు త్రిభువన దేవ దేవుడు।రామతీర్థాల దైవలరాయడు।
రామదాసుల నెల్ల శుభదాయియై చాల।బ్రోచి ప్రభుడై విభవముగా రక్షించుమ॥

86) పాహిమాం శ్రీరామయంటే - యదుకులకాంభోజి - ఆది

ప॥ పాహిమాం శ్రీరామయంటే పలుకవైతివి నీ-।
స్నేహ మిట్టిదని నే చెప్ప నోహో హోహో హోహో ఓహో॥

చ॥ ఇబ్బందినింది యాకరి బొబ్బలు బెట్టినంతలోనే।
గొబ్బున గాచితివట జబ్బుసేయక యెంతో।
నిబ్బరముతోనే నీకు కబ్బ మిచ్చి వేడుకొన్న।
తబ్బిబ్బుచేసెదవు రామా అబ్బబ్బబ్బబ్బబ్బబ్బా॥

చ॥ సన్నుతించిన వారినెల్లమున్నుదయతో బ్రోచితివని।
పన్నగాశాయి విని నేవిన్న వించితిని రామ।
విన్నపము వినక యెంతో కన్నడ చేసెదవు రామ।
యెన్నటికి నమ్మరాదు రన్నన్నన్నన్నన్నా॥

చ॥ చయ్యన భద్రాద్రి నిలయ స్వామివని నమ్మి నేను।
వెయ్యారు విధముల రామ వినుతు సేయసాగుతిని।
యియ్యెడను రామదాసుని కుయ్యాలించి బ్రోవమన్న నీ-।
యొయ్యార మేమనవచ్చు నయ్యయ్యయ్యయ్యయ్యయ్యో॥

87) కమలనయన వాసుదేవ కరి - ఝుంఝూటి - రూపక

ప॥ కమలనయన వాసుదేవ కరివరద మాంపాహి।
అమల మృదుల నళిన వదన అచ్యుత ముదందేహి॥

చ॥ జార చోర మేరుధీర సాధుజన మందార।
పార రహిత ఘోర కలుష భవజలధి విధుర॥

చ॥ నారదాది గానలోల వరద గోపబాల।
వారిజాసనానుకూల మానిత గుణశీల॥

చ॥ కామజనక శ్యామసుందర కనకాంబరధరణా।
రామదాస వందిత శ్రీరాజీవాద్భుత చరణా॥

88) నరహరి నమ్మక నరులను నమ్మితె - ఝుంఝూటి - ఆది

ప॥ నరహరి నమ్మక నరులను నమ్మితె।నరజన్మ మీడేరునా ఓ మనసా॥

అప॥ చెఱకు లుండగ వెఱ్ఱి చెరకులు నమిలితె।జిహ్వకు రుచిపుట్టునా ఓ మనసా॥

చ॥ కాళులుండగ మోకాళ్ళతో నడచితె।కాశికి పోవచ్చునా ఓ మనసా।

నీళ్ళుండగ నుమ్మి నీళ్ళను మ్రింగితే। నిండు దాహము తీరునా ఓ మనసా॥

చ॥ కొమ్మ యుండగ కొయ్య బొమ్మను కలిసితె। కోరిక కొనసాగునా ఓ మనసా।

అమ్మ యుండగ పెద్దమ్మను యడిగితె। నర్థము చేకూరునా ఓ మనసా॥

చ॥ అన్న ముండగ గుల్ల సున్నము తింటే। యాకలి వెతతీరునా ఓ మనసా।

కన్నె లుండగ చిత్ర కన్నెల గలసిన। కామపు వ్యధ తీరునా ఓ మనసా॥

చ॥ క్షుద్రబాధలచే నుపద్రవ పడువేళ। నిద్ర కంటికి వచ్చునా ఓ మనసా।

భద్రగిరీశుపై భక్తిలేని నరుడు। పరమును గన నేర్చునా ఓ మనసా॥

89) ఇతడేనా ఈ లోకములో గల - శంకరాభరణం - త్రిపుట

ప॥ ఇతడేనా ఈ లోకములో గల।

పతితుల నెల్లను పావనము చేయువాడు॥

చ॥ పరిపూర్ణకరుణచే బ్రహ్మాదుల గాచిన।

నరసింహుడై నట్టి నళినదళేక్షణుడు।

చ॥ ఇల లంకపురమున అవనిజను బ్రోవ।

బలుడైన రావణుని పరిమార్చినవాడు॥

చ॥ అలనాడు ద్రౌపదికి అక్షయవలువలు।

వల నొప్పనొసగిన వైకుంఠవాసుడు॥

చ॥ ఏ వేళ మునివరులు నితర చింతలు మాని।

కేవలము మది నుంచి కొలువు గాచెడివాడు॥

చ॥ ప్రేమను దయతో నాపన్నుల బ్రోచుచు।

రామదాసు నేలు రామచంద్రవిభుడు॥

90) తగునయ్య దశరథ రామచంద్ర - శంకరాభరణం - త్రిపుట

ప॥ తగునయ్య దశరథ రామచంద్ర దయ తలుపవేమి నీవు।

పగవాడనా యెంతో బతిమాలిననుగాని పలుకవేమి నీవు॥

చ॥ నగు మోము జూపరా నాయన్నా। నిను చాలా నమ్మినాను యింత।

అగడుగ జూచిన నావంక। ఎవరి పాలయ్యా నేను॥

చ॥ పతితులనెల్ల పావనుల జేయుదు। నని పలుకవేల యిపుడు।

అతిఘోర ఖలుడ ననుచు। నన్ను విడనాడనేల॥

చ॥ మన్నించి కావ రాకున్నావు। ఓ రామ నిన్ను మాననే।

నిన్నెగాని పరుల నెన్నబోను। నా కనులార॥

చ॥ పదపడి మిము జేరబడిన। వారల చేపట్టలేదా నన్ను।

వదలిన మీవంటి వారికి। యపకీర్తిగాదా॥

చ॥ అనుదినము భద్రాద్రి। రాముడవని నిన్నరసినాను।

నేను వినయముతో రామదాసుడ। నని విన్నవించినాను॥

91) రక్షింపు మిది యేమి రాచకార్యము - శంకరాభరణం - త్రిపుట

ప॥ రక్షింపు మిది యేమి రాచకార్యము పుట్టె రామచంద్ర।

నన్ను రక్షింపనన్నను రక్షకు లెవరింక రామచంద్ర॥

చ॥ అప్పులవారిదో అరికట్టుకొన్నారు రామచంద్ర స్వామి।

చెప్పశక్యముగాదు చక్షుర్గోచరమాయె రామచంద్ర॥

చ॥ పక్షివాహన నన్ను పాలించిన దయజూడు రామచంద్ర స్వామి।

అక్షయ కటాక్ష అభిమానముంచవే రామచంద్ర॥

చ॥ కుక్షిలో మీ మీద కోరికపుట్టెను రామచంద్రస్వామి।

ఇక్ష్వాకు కుల తిలక యికనైన కావవే రామచంద్ర॥

చ॥ అధికుని చేపట్టి తడ్డమే మనుకొంటి రామచంద్ర స్వామి।

అధములకన్న అన్యాయమైపోతి రామచంద్ర॥

చ॥ భయమేమి నే రామదాసుడ ననుకొంటి రామచంద్ర స్వామి।
భయము నాపిబ్రోవు భద్రాద్రిపురి నిలయ రామచంద్ర॥

92) ఎంతో మహానుభావుడవు నీవు - శంకరాభరణం - త్రిపుట

ప॥ ఎంతో మహానుభావుడవు నీవు। ఎంతో చక్కని దేవుడవు॥

అప॥ వింతలు చేసితి వీలోకమందున। సంతత భద్రాద్రిస్వామి రామచంద్ర॥

చ॥ తొలివేల్పు జాంబవంతుని జేసినావు। మలివేల్పు పవనుజగా చేసినావు।
వెలయు సూర్యు సుగ్రీవుగ జేసినావు। అల నెల్ల సురల కోతులు జేసినావు॥

చ॥ కారణ శ్రీ సీతగ జేసినావు। గరిమ శేషుని లక్ష్మణుని జేసినావు।
ఆ రెంటి భరత శతృఘ్నుల జేసినావు। నారాయణ నీవు నరుడవై నావు॥

చ॥ రాతికి ప్రాణము రప్పించినావు। నాతి ఎంగిలి కానందించినావు।
కోతిమూకలనెల్ల కొలిపించినావు। నీటిపై కొండల నిల్పించినావు॥

చ॥ లంకపై దండెత్తి లగ్గెత్తినావు। రావణ కుంభకర్ణుల ద్రుంచినావు।
పంకజాక్షిని సీత పాలించినావు। లంకేశు దివ్యపుష్పక విమాన మెక్కినావు॥

చ॥ పరగ నయోధ్యను బరతెంచినావు। పట్టాభిషిక్తుడై పాలించినావు।
వర భద్రగిరియందు వసియించినావు। ధరను రామదాసు దయనేలినావు॥

93) రామభద్ర రారా శ్రీరామచంద్ర - శంకరాభరణం - ఆది

ప॥ రామభద్ర రారా శ్రీరామచంద్ర రారా। తామరస లోచన సీతా సమేత రా రా॥

అప॥ ముద్దు ముద్దు గారగ నవమోహనాంగ రా రా। నిద్దంపు చెక్కిళ్ళవాడ రా రా॥

చ॥ చుంచు రవిరేఖతో నీ సొంపు జూతు రా రా। పంచదార చిలక నాతో పలుకుదువు రా రా।
పట్టరాని ప్రేమ నా పట్టుకొమ్మ రా రా। గట్టిగ కౌసల్య ముద్దుపట్టి వేగ రా రా॥

చ॥ నిన్ను మానలేనురా నీలవర్ణ రా రా। కన్నులపండువుగా కందు కన్నతండ్రి రా రా॥
అందెల మువ్వలచేత సందడింప రా రా। సుందరపు బొమ్మ యెంతో అందగాడ రా రా॥

చ॥ నాయెడల దయయుంచి నల్లనయ్య రా రా। బాయక యెప్పుడు నీ బంటునయ్య రా రా।
పాదుకొన్న ప్రేమ నిబ్బరమాయె రా రా। పాదసేవకుడను నే ప్రత్యక్షముగ రా రా॥

చ॥ ముజ్జగముల నాది మూలబ్రహ్మ రా రా। గజ్జల చప్పుళ్ళు ఘల్లు ఘల్లు మన రా రా।
సామగానలోల నా చక్కనయ్య రా రా। రామదాసు నేలిన భద్రాద్రివాస రా రా॥

94) దశరథరామ గోవింద నన్ను - శంకరాభరణం - ఆది

ప॥ దశరథరామ గోవింద నన్ను - దయజూడు పాహి ముకుంద॥

అప॥ దశముఖ సంహార ధరణీపతి రామ। శశిధర పూజిత శంఖచక్రధర॥

చ॥ మీ పాదములే గతి మాకు - మమ్మేలుకో స్వామి పరాకు।
మా పాల కలిగిన శ్రీపతి ఈప్రొద్దు - కాపాడి రక్షించు కనకాంబరధర॥

చ॥ నారాయణ వాసుదేవ నిను - నమ్మితి మహానుభావ।
గరుడగమన హరి గజరాజ రక్షక - పరమపురుష భక్త పాప సంహరణ॥

చ॥ తారక నామమంత్రము రామదాసులకెల్ల స్వతంత్రము।
ఇరవుగ కృపనేల యిపుడు భద్రాద్రిని - స్థిరముగ నెలకొన్న సీతామనోహర॥

95) నారాయణ నారాయణ జయ గోపాల - శంకరాభరణం - ఆది

ప॥ నారాయణ నారాయణ జయ గోపాల హరే కృష్ణ॥

చ॥ శ్రీ కౌస్తుభమణిభూష శృంగార మృదు భాష॥

చ॥ నంద వర కుమార నవనీత దధిచోర॥

చ॥ కమనీయ శుభగాత్ర కంజాత దళనేత్ర॥

చ॥ కరుణాపారవార వరుణాలయ గంభీర॥

చ॥ మంజుల కుంజభూష మాయామానుష వేష॥

చ॥ అజ భవనుత కంసారే అచ్యుతకృష్ణ మురారే॥
చ॥ మురళీగాన వినోద వ్యత్యస్తా పాదారవింద॥
చ॥ యమునాతీర విహార ధృత కౌస్తుభ మణిహార॥
చ॥ వరభద్రాచలవాస పాలితరామదాస॥

96) సకలేంద్రియములార సమయముగాదు - బేగడ - త్రిపుట

ప॥ సకలేంద్రియములార సమయముగాదు। సద్దు సేయక యిపుడుండరే మీరు।
ప్రకటముగ మాయింటను జానకీ। పతిపూజ యను పండుగాయెను మీరు॥
చ॥ నిరతమును పదునాలుగు భువనములు కుక్షిలో। నుంచుకొని నిర్వహించెడి స్వామినే।
ఇంపుగ నా హృదయ కమల కర్ణిక మధ్యమున భక్తినుంచుకొనియు।
శరణాగత త్రాణ బిరుదు కల్గిన। తండ్రి నను కరుణింపుమని వేడుచు।
నరసింహదేవునకు నేను పంచామృత స్నాన మొనరింప జేయువేళ మీరు॥
చ॥ తళుకు తళుకున ముద్దుగులుకు జిగి। కుందనపు నిలువుటంగి తొడిగి నే-।
నలరు ఘుమ ఘుమ పరిమళించే వనమాలిక హారములు మెడకు వేసి।
లలిత కౌస్తుభ దివ్య రత్నాల చొక్కపు తాళి మెడలో వేసియు।
అల దయాపర విగ్రహునకు భుజకీర్తుల। నిడి యవి సవరించువేళ మీరు॥
చ॥ పదియారువన్నె బంగరు శాలువదట్టి। గట్టి విదియచంద్రుని గేరు।
నుదుట కస్తురి నామమును దిద్ది। తామరలవంటి మృదు పదములందు।
కదిసి మువ్వలు పాదరవము లందెలు ఘల్లు ఘల్లు మన పొంకముగా నుంచియు।
కదిసి వడ్డ్యాణములు మొల నూలు ఘంటలు। హరికి అలరించువేళ మీరు॥
చ॥ కౌమోదికి శంఖచక్ర నందక। శార్ఙ్గకార్ముకాంచిత కరముల।
శ్రీమించు కనకంపు ఉరు మంచి ముత్యాల। చికిలి కడియముల నమర్చి।
ప్రేమ చక్క వ్రేళ్ళ ముద్దుటుంగరములను। ప్రియమొప్ప వీనులయందున।
మా మనోహరునకు వజ్రముల కర్ణ-। కుండలము లమరించువేళ మీరు॥
శిరమునకు శతకోటి సూర్యులకు। మించు భాసుర కిరీటమును ధరింపజేసి।
హరిపాద కమలములను మంచి స్వర్ణ-। కుసుమముల పూజచేసి।
అగరు ధూప దీప నైవేద్య। తాంబూలాది సకలోపచారమొసగి।
సరస భద్రాద్రీశునకు రామదాసుడు। సాష్టాంగ మొనరించువేళ మీరు॥

97) ఏలాగు తాళుదు నేమిసేతురా - బేగడ - చాపు

ప॥ ఏలాగు తాళుదు నేమిసేతురా రామా। ఈ జాలిచేతను తాళ జాలనురా రామా॥
చ॥ దీనజనులకెల్ల దిక్కు నీవే రామా। మనమున నిన్ను నే మరువనో రామ॥
చ॥ పావనమూర్తి యో పట్టాభిరామా। కావవే ఈవేళ కౌసల్య రామా॥
చ॥ శరణని నీమరుగు జేరితి రామా। శరణంటె కాచేది బిరుదు రామా॥
చ॥ చెప్పరాని ప్రేమ నెందు దాతుర రామా। ఆపన్న రక్షకుడ నాపాలి శ్రీరామా॥
చ॥ నీ సొమ్ము నే ననుట నిజమాయెరా రామా। నా దోషములు నన్ని తొలగింపవె రామా॥
చ॥ రాతికైన చెమట రంజిల్లునే। ఆ తీరు నీ మనసు నొందదే రామా॥
చ॥ యమబాధ లొందగ నేరనో రామా। యమదండనలులేక యెడబాపు రామా॥
చ॥ వాసిగ రామకీర్తనలు జేసితి రామా। దాసుడను నామీద దయయుంచుమీ రామా॥

98) నా మొరాలకింపవేమయ్య - ఆరభి - చతురశ ఏక

ప॥ నా మొరాలకింపవేమయ్య ఓ రామ రామ। నా మొరాలికింపవేమి॥
అప॥ నా మొరాలకింపవేమి। న్యాయమా ప్రపంచమందు। స్వామి నీకన్న నన్ను। సంతరించు వారలెవరు॥
చ॥ ఉన్న విధము విన్నవించితి నా హృదయమందు। నిన్ను మఱువకెప్పుడునుంచితి।
కన్నతండ్రివైన నీకు కఠిన హృదయమైతే నేను। కన్న విన్న వారినెల్ల యిపుడు గాచి గొల్వలేను॥
చ॥ మ్రొక్కగానే మోడిసేతురా నా పాపమెల్ల। నుగ్గడింప నూరకుందురా।

దిక్కు ఎవరు లేరు నీవే దిక్కటంచు నమ్మినాను। అక్కడికి నీ కటాక్షమేల రాకనున్నదయ్యయో॥
చ॥ చేతగానివాడవైతివో మున్ను నీవు। రాతి కథయమీయవైతివో రామ।
భూతలమందు ప్రఖ్యాతి జెందినావు నాదు। వ్రాత ఫలమదేమో తలచవైతివయ్యా నెవరులేదో॥
చ॥ మదముచేత తెలియనైతిని పాపమంచు। పృథివియందు యెంచనైతిని ఓ రామ।
కదిసి నేను చేసినట్టి కర్మ మనుభవించవలెను। ఇదిగో నీ పాదముల గతియటంచు నమ్మినాను॥
చ॥ నీ సమాన దైవమెవ్వరు ఈ లోకమందు। నీ సమాన ధీరు లెవ్వరు।
దాసుడంటె భద్రశైలవాస వేరుసేయబోకు। గాసి మాన్పుమిపుడు రామభూప వీరరాఘవేంద్ర॥
99) రామా రామా భద్రాచల రామా - నీలాంబరి - ఆది
ప॥ రామా రామా భద్రాచల రామా రార రామ రామ॥
అప॥ రామా రార నీ మోమిపుడే -ప్రేమతీర చూతుగాని।
తామసము వలదు రామ - స్వామి తాళజాలనికను॥
చ॥ ఎన్నడు నే నిన్ను నమ్మి - యున్నవాడనని యెంచి।
కన్నులెత్తి చూచి నన్ను - మన్ననతో బ్రోవ రారా॥
చ॥ మాటి మాటికి నీతోటి - సాటి వేల్పులు లేరని।
చాటుచున్న నన్ను నీవె - పాట్లుపెట్ట నీటగునటరా॥
చ॥ భద్రగిరి రామదాసు పాలకుడవై నీవేల।
ఛిద్రములెల్ల తొలగించి భద్రముగ నన్నేల వేల॥
100) రామయ్య అభయము లియ్యవయ్య - నీలాంబరి - త్రిపుట
ప॥ రామయ్య అభయము లియ్యవయ్య స్వామి పరాకేలనయ్య నీకు శ్రీరామయ్య।
భావజ జనక నా బాధలన్నియు మాన్పు। ఏ విధమునైనను యేలెడి దొర నీవే॥
చ॥ కావు కావుమని కాకాసురుడు రాగ। కాచి రక్షించిన ఘనుడవు నీవు కావే।
దేవ దేవోత్తమ దీనదయాపర। కావవే యీవేళ కరుణాసాగర॥
చ॥ అన్న నాపై నీవలుగుటేమి రామన్న రావన్న మనవిని వినుమన్న ఓయన్న।
అన్నన్న నా నేరమెన్ను టేమన్నా నీ కన్నను మన్నింప నెవరున్నారన్నా॥
చ॥ పతితులలో పరమ పతితుడవంటిని పతితపావన బిరుదే మదిలో నమ్మియుంటి।
సరగున భద్రాచలస్వామి బ్రోవుమంటి నితరుల వేడ నా గతి నీవే యనుకొంటిని॥
101) రామ రామ సీతారామ - దేవగాంధారి - ఆది
ప॥ రామ రామ సీతారామ। రామ రామ రామ సీతా॥
చ॥ రారా దయ యిక నామీద యిపుడైన।
పాదములకు మ్రొక్కెద పలుమారు విన్నవించెద॥
చ॥ తప్పులెంచబోకు నీ గొప్పతనము చెల్లదు నే-।
ఎప్పుడు నిన్నే నమ్మితి తప్పక నను రక్షించుము॥
చ॥ ఏల ప్రత్యక్షము కావయ్య యేమిసేయుదు రామయ్య।
జాలము సేయకుమయ్య శరణంటినిగదయ్య॥
చ॥ ఎంతకాలము నీదుమాయ యెన్నటికి తెలియరాదాయె।
అంతరంగము తెలుపదాయె ఆపదలు తొలగవాయె॥
చ॥ పతితపావన నామ బిరుదు పాలించుకో మోసబుచ్చకు।
ఇతరులనే వేడ నీకు ఈశ్వర ఏల పరాకు॥
చ॥ నమ్మితినేగాక నాచేతేమౌను నీకృపలేక।
మిమ్ము నే వేడేదెందాక మీసొమ్మైనాను పరాకా॥
చ॥ ఇక్ష్వాకు వంశమునబుట్టి యేమయ్య నన్ను చేపట్టి।
రక్షించవదియేటి న్యాయము రామా దశరథపట్టి॥
చ॥ భద్రగిరిరామ నీపదభక్తివదలి యేమై నే-।

మారుదైవముల గొలిచేనా చూడుమీ దయ మరువకుమీ ॥

102) ఎవరు దూషించిన నేమివచ్చె మరి- బిలహరి - త్రిపుట

ప॥ ఎవరు దూషించిన నేమివచ్చె మరి । ఎవరు భూమించిన నేమివచ్చె మరి ।

చ॥ అవగుణములు మాన్పి ఆర్చేర తీర్చేర । నవనీతచోరుడు నారాయణుడుండగ ॥

చ॥ పిమ్మట నాడిన నేమి మంచి । ప్రియములు పలికిన నేమి కొమ్మిదే ।
రమ్మని కోరిక బొసగెడి నాపాల । సమ్మతిగ సర్వేశ్వరు డుండగ ॥

చ॥ వారి పంతము మాకేల వట్టి । వాదులతోడ పోరేల భాషించు ।
వారితో పలుమారు పొందేల కాచి । రక్షించెడి ఘనుడు శ్రీరాముడుండగా ॥

చ॥ అపరాధముల నెంచువారు మాకు । ఉపకారులై యున్నారు రామ ।
విపరీత చరితలు వినుచు ఎల్లప్పుడు । కపట నాటకధారి కనిపెట్టియుండగ ॥

చ॥ వాసిగ ఏలువాని విధములు తలుపనేల । వాసనల భ్రమయనేల భద్రాద్రి ।
వాసుడై నిరతము భాసురముగ రామ । దాసు నేలిన వాడు దయతోడ నుండగ ॥

103) రక్షించే దొరవని నమ్మితి నన్ను - బిలహరి - త్రిపుట

ప॥ రక్షించే దొరవని నమ్మితి నన్ను । శిక్షింపగ తప్పేమి చేసితివి ॥

అప॥ రక్షింప మీకంటే రక్షకు లెవరున్నారు ।
దాక్షిణ్య మింతైన తలపున నుంచవు ॥

చ॥ నీ ప్రాపు నెర నమ్మియుంటిని నన్ను ।
కాపాడు బిరుదు నీదంటిని రామా నన్ను ।
నేపట్టి విడనాడ వల్లదు యిక నాకు ।
దాపున నుండెడి దైవము సాక్షిగ ॥

చ॥ ఎంతో వేడిన యేల పల్కవు నే - ।
నెంత ద్రోహినో దయజూడవు రామా ।
ఎంతేసివారల నేలేటి కర్తవు ।
అంతకంతకు నాపై యరమర చేసేవు ॥

చ॥ భద్రాద్రివాస నీబంటును నితర ।
పాపము లేదు నావెంటను రామా ।
అద్రిజ సన్నుత అమరాది వందిత ।
భద్రేభ వరద నాపాలిటి దైవమ ॥

104) రావయ్య భద్రాచలధామా శ్రీరామా - బిలహరి - ఆది

ప॥ రావయ్య భద్రాచలధామా శ్రీరామా । రావయ్యా జగదభిరామ లలామా ॥

అప॥ కేవల భక్తి విలసిల్లునా । భావము తెలిసిన దేవుడవైతే ॥

చ॥ ప్రొద్దున నిను పొగడుచు నెల్లప్పుడు । పద్దుమీరకును భజనలు చేసెద ।
గద్దరితనమున ప్రొదులు పుచ్చక । ముద్దులు కులుకుచు మునుపటివలె ॥

చ॥ నన్నుగన్న తండ్రీ మదిలో నీ- । కన్న నితరులను కొలిచెదనా ఆ- ।
పన్న రక్షకా వర దినకర కుల- । రత్నాకర పూర్ణ సుధాకర ॥

చ॥ అంజలి చేసెద నరమర లేక । కంజదళాక్ష కటాక్షము లుంచుము ।
ముజ్జగములకును ముదమిడు పదముల । గజ్జెలు కదలగ ఘల్లు ఘల్లుమన ॥

చ॥ దోషము లెంచని దొరవని నీకు । దోసలి యొగ్గితి తొలుత పరాకు ।
దాసుని తప్పులు దండముతో సరి । వాసిగ రామదాసు నిక బ్రోవగా ॥

105) భావయే పవమాన వందనం భావయే - బిలహరి - త్రిపుట

ప॥ భావయే పవమాన వందనం భావయే ॥

చ॥ మందార తరుమూల మానిత వాసం । సుందర దరహాసం హరిదాసం ॥

చ॥ రఘునాథ కీర్తన రంజిత చిత్తం । అఘహర శుభవృత్తం శమవిత్తం ॥

చ॥ ఆనంద బాష్పాలంకృత నేత్రం। స్వానంద రసపాత్రం పవిత్రం॥

చ॥ భద్రాచలపతి పాదభక్తం। క్షుద్ర సుఖోన్ముక్తం విరక్తం॥

106) భజరే శ్రీరామంహే మానస - కేదార - ఆది

ప॥ భజరే శ్రీరామంహే మానస। భజరే రఘు రామం రామం॥

చ॥ భజ రఘు రామం భండన భీమం। రజ నిచ రాఘు విరామం రామం॥

చ॥ వనరుహ నయనం కనదహిశయనం। మనసిజకోటి సమానం మానం॥

చ॥ తారకనామం దశరథరామం। చారు భద్రాద్రీశ చారం ధీరం॥

చ॥ సీతారామం చిన్మయధామం। శ్రీ తులసీదళ శ్రీకర ధామం॥

చ॥ శ్యామల గాత్రం సత్యచరిత్రం। రామదాస హృద్రాజీవ మిత్రం॥

107) శ్రీరామ నామమే జిహ్వకు స్థిరమై - అఠాణ - తిస్ర ఏక

ప॥ శ్రీరామ నామమే జిహ్వకు స్థిరమై యున్నది యున్నది। శ్రీరాముల కరుణయే లక్ష్మీకరమై యున్నది యున్నది॥

చ॥ ఘోరమైన పాతకముల గొట్టెనన్నది మిమ్ము। చేరకుండ ఆపదల చెండే నన్నది అన్నది॥

చ॥ దారి తెలియని యమదూతలను తరిమెనన్నది అన్నది శ్రీమన్నారాయణ దాసులైనవారికి అనువై యున్నది యున్నది॥

చ॥ మాయావాదుల పొందిక మానమన్నది అన్నది మీ-। కాయము లస్థిరమని తలపోయుడన్నది అన్నది॥

చ॥ బాయక గురురాయని బోధచేయుడన్నది అన్నది। ఏ యెడజూచినగాని తాను ఎడబాయకున్నది ఉన్నది॥

చ॥ కామక్రోధ మోహాంధకారముల మానుడన్నది అన్నది। మోదముతో పరస్త్రీలపొందు మోసమన్నది అన్నది॥

చ॥ వలదని దుర్విషయముల వాంఛ విడుడన్నది అన్నది నీ-। తలపున హరిపాద కమలములుంచ తగునని అన్నది అన్నది ॥

చ॥ కోపమనియెడి ప్రకృతిని కొట్టుమన్నది అన్నది। యిపుడు ప్రాపు నీవేయనిన దారిచూపెద నన్నది అన్నది॥

చ॥ ఏపుమీర నొరుల దోషము లెన్నకన్నది అన్నది। ఏ పాప బంధముల పట్టుపడవద్దని అన్నది అన్నది॥

చ॥ భక్తిభావము తెలిసి మీరు బ్రతుకుడన్నది అన్నది పరమ-। భక్తులకు సేవసేయుచు ప్రబలుడని అన్నది అన్నది॥

చ॥ ముక్తి మార్గమునకు యిదే మూలమన్నది అన్నది। భక్తుడు భద్రాచలరామదాసు డన్నది అన్నది॥

108) భజరే మానస రామం - నవరోజు - త్రిపుట

ప॥ భజరే మానస రామం। భజరే మానస రామం॥

అప॥ కరధృతశర కోదండం। కరితుండాయుత భుజ దడం॥

చ॥ దాశరథీ నరసింహం। దాశరథీ సురసింహం।
కౌసల్యా బహు భాగ్యం రామం। మైథిల్యాలోచన యోగ్యం॥

చ॥ అవనత జలజభవేంద్రం। అగణిత గుణగణ సాంద్రం।
మాయామానుష దేహం ముని-। మానస రుచికర వేషం॥

చ॥ శ్యామ సజలధర శ్యామం। సాంబశివనుత నామం।
భద్రాచల నివాసం పరిపాలిత శ్రీరామ దాసం॥

109) ఏడనున్నాడో నాపాలిరాము - వరాళి - ఆది

ప॥ ఏడనున్నాడో నాపాలిరాము-। డేడనున్నాడో నాపాలిదేవు డేడనున్నాడో॥

చ॥ ఏడ నున్నాడోగాని జాడ తెలియరాదు। నాడు గజేంద్రుని కీడు బాపిని తండ్రి॥

చ॥ ద్రౌణి బాణజ్వాల దాకిన బాలునికి। ప్రాణమిచ్చిన జగత్ప్రాణ రక్షకుడు॥

చ॥ పాంచాలి సభలోన భంగమొందిన నాడు। వంచన లేకను వలువ లిచ్చిన తండ్రి॥

చ॥ దుర్వాసు డుగ్రమున ధర్మసుతుని జూడ। నిర్వహించిన నవనీత చోరకుడు॥

చ॥ అక్షయముగ భద్రాచలమందున। సాక్షాత్కరించిన జగదేకవీరుడు॥

110) అడుగుదాటి కదల నియ్యను - వరాళి - త్రిపుట

ప॥ అడుగుదాటి కదల నియ్యను। నా కభయ మియ్యక నిన్ను విడువను॥

అప॥ గడియ గడియకు తిరిగి తిరిగి। యడిగితిని వేసార వచ్చెను।
గడువు తప్పిన నేను నిక బహు-। దుడుకుతనములు సేయుదును నిను॥

చ॥ కుదురుగా కూర్చుండనియ్యను। కోపమొచ్చిన భయముచెందను।

మది నెరింగీ యుండుమిక మొగమాట మేమియు లేదుగద నా-।
హృదయ కమలమునందు నీ మృదు-।పదములకు బంధించివేతును ॥
చ॥ రేపు మాపని జరిపితే నే-।నాపు జేసెడివాడగాను ।
ప్రాపు నీవని నమ్మి కొలిచిన।పాపముల నెడబాపి దయతో।
తేప తేపకు నీదు మోమిటు।జూపకుండిన నోర్వసుమ్మి ॥
చ॥ పతితపావన బిరుదు లేదా।పాలనము నను సేయరాదా।
ప్రతి దినంబును దేవ నిను భూపతి వటంచును వేడినను నీ-।
హిత జనంబులు వచ్చి నను బ్రతిమాలినను విడబోను నిన్ను ॥
చ॥ రాక్షసాంతక భక్తవరదా।సారసాక్ష సుజనరక్షక।
ఈ క్షణంబున దీనజనుడని।మోక్షమియ్యక యుంటివా నిను।
సాక్షిబెట్టియు నేడు నేనొక।దీక్షచే సాధింతు నిన్ను ॥
చ॥ భూరి భద్రాచల నివాసా।భుజంగశయనా భక్తపోష।
కూరిమిగ నిను విడిచిపెట్టిన।ధరణిలో భద్రాద్రిరాఘవ।
రామదాసుం డనెడి నామము।మారుపేరున పిలువు నన్ను ॥

111) రామనామము బల్కవే పాపపు జిహ్వా - పంతువరాళి - త్రిపుట

ప॥ రామనామము బల్కవే పాపపు జిహ్వా।రామ నామము పల్కవే పాపపు జిహ్వా శ్రీ॥
అప॥ రామనామము నీవు ప్రేమతో పల్కిన।స్వామి ఎల్లప్పుడును కామితార్థము లిచ్చు శ్రీ॥
చ॥ మతిలేని వారిని సీతాపతిని।సతతము తలచినను హితవున వారి పూర్వ -।
కృతము లెల్లమాన్పి కృపతోడను జూచి।అతులిత సామ్రాజ్య ఆనందమొంద జేయు శ్రీ॥
చ॥ మార సుందరాకారుని వేసారక ఎపుడు।కోరి భజించుడి భూరి కర్మములను।
చేర నియ్యక గొట్టి చెదరగ జేసి।పారద్రోలెడి రఘుపతి నిజనామము శ్రీ॥
చ॥ దాసుల నెల్ల బ్రోచుచు భద్రగిరి నివాసుడై జగముల నేలు శ్రీరాముడు।
దోసములెల్ల బాపి వాసిగ ధర రామ-।దాస హృదయ నివాసుడైన సీతా-॥

112) ఎన్నెన్ని జన్మములెత్తవలయునో - పంతువరాళి - త్రిపుట

ప॥ ఎన్నెన్ని జన్మములెత్తవలయునో।ఏలాగు తాళుదు ఓ రామ ॥
అప॥ నన్నింత కన్నడ సేయుట నీకు।న్యాయముకాదు సుమీ ఓ రామ ॥
చ॥ మొదట నెరుగని తనమున సగ మాయువు।నిదురపాలై పోయేగా ఓ రామ।
పదపడి తక్కిన పదేండ్లు బాలత్వముననను।పోయేగా ఓ రామ ॥
చ॥ వదలక యౌవనమున పర భామల।వలల తగులనాయెగా ఓ రామ।
ముదిమిని సంసారాంధరూపములో జిక్కి।మునిగి తేలనాయెగా ఓ రామ ॥
చ॥ తను వస్థిరంబని నామము।తలపోయ లేనైతిగా ఓ రామ।
దిన దినము పొట్టకొరకై దీనుల వేడి వేడి।దీనత్వమొందితిగా ఓ రామ ॥
చ॥ అనుదినమును గురు ఉపదేశ యోగము।అభ్యసించనైతిగా ఓ రామ।
ఎనసి నిముషమైన మీ పాదములపైని।మనసు నిల్పగనైతిగా ఓ రామ ॥
చ॥ వాసిగ నిహములో పడిన పాటులెల్ల।బాపిన నామముగా ఓ రామ।
మీసేవజేసియు మిమ్మే నమ్మిన భవ-।పాశము లంటవుగా ఓ రామ ॥
చ॥ లేశమైన కృపజేసి భద్రాచల-।వాస కావగరావుగా ఓ రామ।
ఆశతో నే రామదాసుడనని మీకు।దోసిలొగ్గితిగా ఓ రామ ॥

113) బూచివాని పిలువబోదునా ఓ గోపాల - పంతువరాళి - రూపకం

ప॥ బూచివాని పిలువబోదునా ఓ గోపాలకృష్ణా ॥
అప॥ బూచివాని పిలువబోతె వద్దు వద్దు వద్దనేవు।ఆ చిచ్చి జోలపాడి ఆయి ఊచిన నిదురపోవు ॥
చ॥ మత్తగజముతెచ్చి చిన్న తిత్తిలో నమర్చి నాదు।నెత్తిమీద బెట్టి నన్ను ఎత్తుకోమనేవు కృష్ణా ॥
చ॥ అల్లమూరుగాయ పెరుగు అన్న మారగించ మంటె।తల్లి వెన్న పాలు నాకు తెమ్ము తెమ్ము తెమ్మనేవు ॥

చ॥ రోటగట్టివేతుకృష్ణా రామదాసువరదా నీవు। మాటి మాటి కిట్లు నన్ను మారాము జేసితేను॥
114) ఆనంద మానందమాయెను శ్రీ - పూర్వీకల్యాణి - త్రిపుట
ప॥ ఆనంద మానందమాయెను శ్రీజానకి-। రామ స్మరణచేయగనే॥
అప॥ నే డార్యుల కృప మాకు కలిగెను యిపుడిరువదే డింటనున్న పరమాత్ముని చూడగానే॥
చ॥ పరమభక్తిశ్రద్ధకలిగెను। దురిత జాలములెల్ల తొలగెను॥
చ॥ పటు రాగద్వేషము లెల్ల వీడెను। ఇటు రాజయోగమున ఉన్న రాజును చూడగ॥
చ॥ పూర్వపుణ్యము లొనగూడెను శ్రీ-। పార్వతి జపమంత్ర మీడేరను॥
చ॥ పూర్వకృతము కనబడెను పరమ। పావనమైన శ్రీహరిసేవ గల్గె నేడు॥
చ॥ సామాన్యుల చెంత చేరము వట్టి। పామరజనుల నిక గూడము మేము॥
చ॥ కామబద్ధులచేరి వేడము మాకు హరి। నామస్మరణచేయు భాగవతులె దిక్కు॥
చ॥ రామభక్తులచేర కల్గితిమి ఇతర। కామములెల్లను వీడగల్గితిమి॥
చ॥ పరమభామలపైని భ్రాంతి తొలగెను మేము। పరులదోషములెన్న మొరులన్న నెదురాడము॥
చ॥ ఇతర చింతనల సేయము వేరే। ఇతర దైవములను కొనియాడము మేము॥
చ॥ ధరాపతులకు మ్రొక్కింత సేయము। భద్రాచల రామ సేవ మానము మానము॥
చ॥ దారిద్ర్యములనెల్ల మదినెంచము భద్ర-। గిరి రామదాసు నేలిన పరమ దయాళుడుండ॥
115) ఓ రామ నీ నామ మేమి రుచిరా - పూర్వీకల్యాణి - ఝంపె
ప॥ ఓ రామ నీ నామ మేమి రుచిరా। శ్రీరామ నీ నామ మేమి రుచిరా॥
చ॥ కరిరాజ ప్రహ్లాద ధరణి విభీషణుల। గాచిన నీ నామ మేమి రుచిరా॥
చ॥ కదళీ కర్జూరాది ఫలముల కధికమౌ। కమ్మని నీ నామ మేమి రుచిరా॥
చ॥ నవరసములకన్న నవనీతములకంటె। అధికమౌ నీ నామ మేమి రుచిరా॥
చ॥ పనస జంబూ ద్రాక్ష ఫలరసములకంటె। అధికమౌ నీ నామ మేమి రుచిరా॥
చ॥ అంజనతనయు హృత్కమలంబునందు। రంజిల్లు నీ నామ మేమి రుచిరా॥
చ॥ శ్రీసదాశివుడు తా నేవేళ భజియించు। శుభరూప నీ నామ మేమి రుచిరా॥
చ॥ సారములేని సంసార తరుణమునకు। తారకము నీ నామ మేమి రుచిరా॥
చ॥ శరణన్న జనులకు సరగున రక్షించు। బిరుదుగల్గిన నీ నామ మేమి రుచిరా॥
చ॥ తుంబురునారదులు డంబమీరగ గానంబు చేసెడి నామ మేమి రుచిరా॥
చ॥ అరయ భద్రాచల శ్రీరామదాసుని। ఏలిన నీ నామ మేమి రుచిరా॥
116) నీ సంకల్పం బెటువంటిదొ గన - పూర్వీకల్యాణి - ఆది
ప॥ నీ సంకల్పం బెటువంటిదొ గన నేనెంతవాడరా రామా॥
అప॥ వాసి తరిగి నీ దాసజనులు భువి। గాసి పడిన నీ ఘన మెవ్వరిదో॥
చ॥ బ్రోచిన మరి విడజూచిన నీ కృప। గాచియుందుగాని।
తోచి తోచకను తొడరి కరంబుల। చాచి పరుల నే యాచన సేయను॥
చ॥ పటుతరముగ నీ మటుమాయలకును। నెటువలె నోర్తును।
చటుల తరంబుగ చెలగుభవాంబుధి-। నెటు దాటుదు నే నెవరిని దూరుదు॥
చ॥ భావజ రిపునుత పరమపురుష నీ-। భావము తెలియదుగా।
దేవ దేవ నీసేవక జనులకు। సేవకుడను నను గావుము మ్రొక్కెద॥
చ॥ దరిజేర్చెదనని ధైర్యముచే నీ। దరిజేరితిగాని।
అరసి బ్రోవగదె యారడి పెట్టుట-। లెరగనైతి నా దొరనుకొంటి॥
చ॥ శరణాగత రక్షణ భవసాగర-। తరణ రిపుహరణా।
కరుణజూడు భద్రాద్రి నివాసా। అరమరచేయకు హరి నిను నమ్మితి॥
117) దైవమని మీరలేక యింత - సింహేంద్ర మధ్యమం - త్రిపుట
ప॥ దైవమని మీరలేక యింత। తాళితి గాక పరాకా శ్రీరామా॥
అప॥ దేవుడవని నిన్ను దీనత వేడితి। కావక విడచిన కారణమేమో॥

చ॥ కొలువున నిలిపిన వాడవు నీవు। తలుపవేమి బడాయి నిలిచిన జీతంబీ వోయీ।
కులుకుచు తిరిగేవు సీతాదేవి తురాయి। ఆలసించకురా నీ బంట నన్నెరుగవా॥
చ॥ మూల దూరుక తలజూప వదేమి నీ సాటి వారలు నగుదు రనక పేదసాద లున్నారని బెదరి।
మూలమగు డబ్బియక అబ్బురముగను। ఏల బొబ్బరించి పెదవుల తడుపుకొనేవు॥
చ॥ కలిగియు తగవా నిన్నరికట్టుచు ఎదురుండు। చెలువమైన పూలదండ మెడజుట్టుదు కోదండరామ।
ఇలలో నొకరికి ఈవలసిన సొమ్మును। తలచిచ్చి రామదాసుని దండను తప్పించుము॥

118) ఆదరణలేని రామ మంత్రపఠన - కల్యాణి - త్రిపుట

ప॥ ఆదరణలేని రామ మంత్రపఠన మద్రిజ ఏమని చేసెను రామా।
అదె నీకు నామీద ముదమొప్ప దయయున్న। అదె తెలిసి మాటాడవా శ్రీరామా॥
చ॥ పరమద్రోహిని నిన్ను పతిత పావనుడవని। ప్రహ్లాదు డెటువలె తలచెనో।
పరమ పావన సతి నడవికి పంపిన। పాపకర్మున కెటు దయవచ్చునో రామా॥
చ॥ ఆది కూర్మబ్రహ్మ వనుచు నిన్ను పరమేష్టి యేరీతి ప్రస్తుతి చేసెనో।
వద్దు పరసతులనక స్త్రీల భంగ పరచిన వాని వరలక్ష్మి ఎటు మెచ్చెనో రామా॥
చ॥ ఎన్నగ శబరి యెంగిలి భక్షించిన। తిన్నని నడత లేనివాడవు।
నిన్ను నమ్మరాదు నిన్ను దైవ మన। రాదు నిజము నా మాట రామా॥
చ॥ ఆదరణలేని రామమంత్రము। ఆడితిని నిను దూరితిని।
ముద్దుమాటలుగాని మూర్ఖవాదము గాదు। మురహర నన్ను గావుమీ రామా॥
చ॥ ముద్దుమోముజూపి ముదమొప్ప రక్షించు। భద్రశైల పరిపాలకా।
వద్దురా కృపనేలు రామదాసుని మీద। వైరమా వైదేహి సహిత శ్రీరామా॥

119) రామ రామ యని నోట రవ్వంత - కల్యాణి - ఆది

ప॥ రామ రామ యని నోట రవ్వంత సేపైన। నీనామము తప్పక మంచి మతితో పల్కని।
వాడున్మత్తుడు మూఢచిత్తుడు॥
చ॥ దేహ మశాశ్వతమని తెలియక దుర్బుద్ధిచేత। సాహసమున సాధుజనుల సంకట బెట్టెడివాడు।
పాతకి బ్రహ్మ ఘాతకి॥
చ॥ దుర్బుద్ధిచేత నేను దండింపగలనని చాలా। చెండితనమున పరుల దండింప గోరెడివాడు।
నిక్కునా భువిలో దక్కునా॥
చ॥ మన్ననతో పిన్నపెద్దల కనుల కానకను భాగ్య-। మున్నదని గర్వమున అన్నము బెట్టనివాడు।
హీనుడు దుస్సంధానుడు॥
చ॥ దూరభారము తెలియలేక దుర్బుద్ధి తలపోసి। మేర తప్పి పరసతుల మెల్లన పొందెడివానికి।
మోసము చాల దోషము॥
చ॥ స్నేహము చేసినవానికి ద్రోహము చేసినవాని। కూపమున యమదూతలు కుత్తుకలు మండుకత్తుల।
కోతురు కొరత వేతురు॥

120) అన్ని కల్గియు మీరూరకున్న నే నెవరి - కల్యాణి - ఆది

ప॥ అన్ని కల్గియు మీరూరకున్న నే నెవరి వాడనౌదు రామ॥
అప॥ కన్నతండ్రివలె రక్షించుటకును కరుణయేల రాదు రామ॥
చ॥ అక్షయమియ్యగ దలచిన శ్రీ మహా-। లక్ష్మీదేవి లేదా రామా।
రక్షింపగ నెంచిన భూదేవియు। రత్నగర్భ గాదా రామా॥
చ॥ పక్షపాత మెడలింపగ చేతిలొ। పరుసవేది లేదా రామా।
ఈ క్షణమున దయగలిగిన సంచిత। ధనమున్నది కాదా రామా॥
చ॥ కనుగొని నిర్హేతుక కృప జూచిన। కల్పతరువు లేదా రామా।
మనవాడని నెనరుంచిన చింతా-। మణి యున్నది కాదా రామా।
చ॥ పెనబడు వెత దీర్పను శరణాగత। బిరుదు గాదా రామా।
వనజ భవాండము లేలు దొరలు। దేవర వారలె కాదా రామా॥

చ॥ కరిప్రహ్లాద విభీషణాదులను। గాచితివని వింటి రామా।
హర సుర బ్రహ్మాదులకంటెను నిను। అధికుడవనియుంటి రామా॥
చ॥ సిరి నాయక నీ మరుగు జొచ్చితిని। శరణంటిని రామా।
కరుణతో భద్రాద్రి రామదాసుని। కావు మనియంటి రామా॥

121) రామ రామ రామ శ్రీరఘు - యమునాకల్యాణి - ఆది

ప॥ రామ రామ రామ శ్రీరఘు। రామ రామ రామ రామ॥
చ॥ నరహరిదేవ జనార్దన కేశవ। నారాయణ కనకాంబరధారి॥
చ॥ రవికులాభరణ రవిసుత సఖ్య। రాక్షస సంహార రాజసేవిత॥
చ॥ పన్నగ శయనా పతిత పావనా। కన్న తండ్రియో కరుణా సాగర॥
చ॥ కంతుజనక త్రిపురాంతక సాయకా। సీతానాయక శ్రీరఘు నాయక॥
చ॥ సుందర శ్రీధర మందరోద్ధారా। మకుటభూషణా ముద్భక్షక హరి॥
చ॥ నందనందనా నందముకుందా। బృందా విహార గోవిందహరి॥
చ॥ వామన మాధవ వైకుంఠాధిప। దేవదేవ దేవారి విదారి॥
చ॥ పంకజలోచన పరమదయాళో। శంకర సన్నుత సర్వేశ్వర హరి॥
చ॥ పుండరీక వరదాండజ వాహన। చండ నిశాచర ఖండన ధీరా॥
చ॥ అంబరీష వరదాంబుజలోచన। అంబుధి బంధన అమిత పరాక్రమ॥
చ॥ భానుకులేశ భవభయనాశ। భాసుర హాస భద్రగిరీశ॥

122) రామకృష్ణ గోవింద నారాయణ శ్రీ - యమునాకల్యాణి - ఆది

ప॥ రామకృష్ణ గోవింద నారాయణ శ్రీ। రామకృష్ణ గోవింద నారాయణా॥
చ॥ రామకృష్ణ యని ప్రేమతో పిలిచిన। మోము జూపవేమి నారాయణా॥
చ॥ అండజవాహన పుండరీకాక్ష నీ-। దండ జేరినామయ్య నారాయణా॥
చ॥ మాధవ విష్ణు మధుసూదన శేషశయన। శ్రీధర శ్రీమన్నారాయణా॥
చ॥ వాసుదేవా ముకుంద వనమాలి చక్రధర। నారసింహాచ్యుతన్నారాయణా॥
చ॥ పతుతుడను నిన్ను బ్రతిమాలికొన్న సీతా-। పతి నను కావవేమి నారాయణా॥
చ॥ రామదాసుని బ్రోవ ప్రేమతో భద్రాచల। రాముడవైన శ్రీమన్నారాయణా॥

123) దీనదయాళో దీనదయాళో - యమునాకల్యాణి - త్రిపుట

ప॥ దీనదయాళో దీనదయాళో। దీనదయాళో పరదేవదయాళో॥
చ॥ కనకాంబరధర ఘనశ్యామదయాళో। సనకాది మునిజన వినుత దయాళో॥
చ॥ శరధి బంధన రామచంద్ర దయాళో। వరదామర బృందానంద దయాళో॥
చ॥ నారదముని దేవనాథ దయాళో। సారసాక్ష రఘునాథ దయాళో॥
చ॥ దశరథసుత లోకాధార దయాళో। పశుపతి చాపత్రుటిత దయాళో॥
చ॥ ఆగమరక్షిత అమిత దయాళో। భోగిశయన పరమపురుష దయాళో॥
చ॥ వర భద్రాద్రి నివాస దయాళో। అర్చిత శ్రీరామదాస దయాళో॥

124) మానసమా నీవు మరువకుమీ - మోహన - త్రిపుట

ప॥ మానసమా నీవు మరువకుమీ పెన్నిధానము రామ మంత్రాను సంధానము॥
చ॥ సారంపు గురుభక్తి మీరకుమీ సంసార ఘోరాటవిలో దూరకుమీ।
దరిజేరని కోర్కెల కోరకుమీ అయిదారింటి వెనువెంట బారకుమీ భ్రష్ట-॥
చ॥ పరదైవములకు మ్రొక్కకుమీ స్త్రీలోల సరసిజ ముఖులకు దక్కకుమీ ఘోర-।
నరక దుఃఖములెల్ల బాయు సుమీ దాశరథీ కథామృత సారములో రుచి॥
చ॥ చిద్రూపము వెలుగొందుసుమీ అజరుద్రాదులకెల్ల విందుసుమీ।
దారిద్ర్య వ్యాధికి మందు సుమీ శ్రీ భద్రాచల రామదాస పోషక భక్తి॥

125) గోవింద సుందర మోహన దీన మందార - మోహన - త్రిపుట

ప॥ గోవింద సుందర మోహన దీన మందార। గరుడ వాహన భవబంధాది దుష్కర్మ।

దహన భక్తవత్సల త్రిలోక పావన ॥
చ॥ సతి సుతులపై ప్రేమ రోసితి సంతతము మీపై భారము వేసితి ।
మదిలోన మిము కనులజూడగ నెంచి మీదయ కెపుడెదురెదురు జూచితి ॥
చ॥ చాల దినములనుండి వేడితినే । కాలహరణము చేసి గనలేనైతి ।
మేలు నీ నామము పాడితి । మేలుగా ముందటి విధమున వేడితి ॥
చ॥ దీనరక్షకుడవని వింటిని నీ- । కనికర మే తీరున గందును ।
మానసమున నమ్మియుందును నా- । మనవి చేకొన వేమందును ॥
చ॥ అధికుడవని నమ్మినందుకు ఆశ్రయించిన శ్రమబెట్టేదెందుకు మిము ।
వెతకి తెలిసే దెందుకు మాకిది పూర్వకృత మనేటందుకు ॥
చ॥ క్రోధాన వచ్చెను వార్థక్యము యిక । ప్రాపేది బహు సామీప్యము పదములు ।
విడనందు గోప్యమా మీరెపుడు చూపెదరు స్వరూపము ॥
చ॥ భద్రగిరియందు లేదేమొ యునికి । భక్తుల మొరవిని రావేమొ కరిగాచిన ।
హరివి గాదేమో రామ- । దాసుని మొరవిని రావేమో ॥

126) వందే రఘురామ శుభనామ - మోహన - త్రిపుట

ప॥ వందే రఘురామ శుభనామ శుభ్నామ । తులసీదళదామాభిరామ శ్రీరామ ॥
చ॥ కనక మణిమయహార సుకుమార సుకుమార । పంక్తిరథ మహిత కుమారా సువిహార ।
అరిసూర భూధర ధరకల్మషదూర । పాలిత వానర దారుణ కారణ మురహరణ రఘూ- ।
వీర నీరదాభ విమలశరీర నిర్వికార ॥
చ॥ వందిత అనిమిష సత్యభావ సీతావన ।
భక్తపోష బుధతోష దళితదోష సజ్జన పోష ।
మానుషవేష సంగరభీషణ దాస సుపోషణ నిజతోష ।
రత్నభూష రమ్యవేష సురాంభోజ పుంజప్రత్యూష ।
సుమానస భృంగ మునిరాజవేష శ్రీరామ ॥

127) జనక తనయ నాదు మనవిగైకొని - శహన - చాపు

ప॥ జనక తనయ నాదు మనవిగైకొని । జగజ్జనకునితో తెల్పవే ఓ జననీ ॥
అప॥ పనిబూనిలనుబెట్టు బాధలన్నియును । పాటించి మహిలెస్సగా ఓ జననీ ॥
చ॥ పండ్రెండేండ్లనుండి పగలురేయి ఆ- । పన్నుడై మిమ్ములను ఓ జననీ ।
యెన్నెనో విధముల సన్నుతించినగాని । కన్నుల జూడరు ఓ జననీ ॥
చ॥ కన్నీరు లేకుండ నుండుతీరు నాకు । ఎన్నడు లేదుగద ఓ జననీ ।
కన్నతండ్రులింత కరుణమాలి భువిని । గాచువారలు గలర ఓ జననీ ॥
చ॥ అజుని హరునిప్రేమ నాశ్రయించి నన్ను । ఆదరించకపోదుర ఓ జననీ ।
గజరాజు మకరిచే గాసి జెందివేడ । గాచి రక్షింపలేదా ఓ జననీ ॥
చ॥ నిజముగ మీ పాద భజనజేసినవాని । నిర్దయజూచినారు ఓ జననీ ।
సుజనాళి మున్ను ఎటువలె బ్రోచిరో । నిజముగాదని తోచెను ఓ జననీ ॥
చ॥ అసి పత్రముల పూని ఉగ్రులై నొసలిపై । విసరుచుందు రెప్పుడు ఓ జననీ ।
మిస మిసమను కోఱమీసముల్దువ్వుచు । కసితీర నన్ను దూరిరి ఓ జననీ ॥
చ॥ ఆశనిపాతముల నన్నలసట నొందగ । విసరి కొట్టగ ఓ జననీ ।
వశముగాదు నిముషమైన నోర్వజాల । జలజాక్షి దిక్కెవ్వరే ఓ జననీ ॥
చ॥ గడియ గడియకు నన్ను కదిసి దూతలవలె । కడు భీతి నొందింపగా ఓ జననీ ।
ఎడతెగని యాపద ఏ ప్రొద్దు గలిగె నే- । నెవరితో వినిపింతు ఓ జననీ ॥
చ॥ తడవేలపైకము తెమ్మని తహశీలి । తాఖీదు సేయింపగా ఓ జననీ ।
ఇడుమలబడలేను ఉర్విపై ప్రాణములు । విడిచి మిము జేరుదు ఓ జననీ ॥
చ॥ అదిగో వచ్చెదరని ఇదిగో వచ్చెదరని । ఎదురు చూచుచుంటిని ఓ జననీ ।

ఒదిగి చిన్నవోయి బందిఖానాలోనే। ఒంటరిగా నుంటిని ఓ జననీ॥

చ॥ సుదతిరో తెల్లవారిన వెనుక నన్నింక। బ్రతుక నియ్యరు భటులు ఓ జననీ।
అతిభీతి నొందితే నర్థించితి నిమిషము। ఆలస్యమిక సేయక ఓ జననీ॥

చ॥ పరమపురుషుడింత యరమరజేసిన। పరుల నెవ్వరి వేడుదు ఓ జననీ।
సరసిజోదరునకు సమ్మతిగాకున్న। సత్కీర్తి దక్కునటే ఓ జననీ॥

చ॥ మరి మరి మిమ్మెప్పుడు మందలించినా। మనసు నీరై పోయెనుగా ఓ జననీ।
సరి నాయిష్టము జెల్లె నేటివరకు నా-। వెరపులన్నియు తీరెగా ఓ జననీ॥

చ॥ అతివరో యన్నదమ్ముల నిటు బంపుమీ। యర్థముతో కూడను ఓ జననీ।
గతి వేరేలేదు సద్గతి నొందుటకును। పతితపావనుండు తప్ప ఓ జననీ॥

చ॥ ఇతర మెరుగక మీరే గతియనినమ్ముచు। యిదివరకున్నాడను ఓ జననీ।
సతతము భద్రాచల రామదాసుని। తరియింప సమయము ఓ జననీ॥

128) వేరే యోచనలేటికే ముమ్మాటికి - ఆహిరి - చాపు

ప॥ వేరే యోచనలేటికే ముమ్మాటికి వేరే యోచనలేటికే॥

చ॥ ఆపదోద్ధారకుండను మాట నిజమైతే। ఈప్రొద్దు ఈతని బ్రోచుటే సాక్షి॥

చ॥ ధృవ ప్రహ్లాదుల ద్రుఢముగ నేలినది। దృఢమైన నితని దిక్కు చూచుటే సాక్షి॥

చ॥ దీనజన పాలకుడను మాటస్థిరమైన। మానక ఈతని మన్నించుటే సాక్షి॥

చ॥ శరణన్న జనుల నాక్షణమున బ్రోచెడి। బిరుదులున్నతని గాచుటే సాక్షి॥

చ॥ ఘనమైన భద్రనగరమందునగలవేని। దనరంగ రామదాసు నేలుటయే సాక్షి॥

129) ముచ్చటైన నాడవేమిరా కోదండపాణి - నాదనామక్రియ - రూపకం

ప॥ ముచ్చటైన నాడవేమిరా కోదండపాణి। ముచ్చటైన నాడవేమిరా॥

చ॥ ముచ్చటైన నాడవేమిరా - ముదమునను నీపాదములను।
మరువక నెల్లప్పుడు నా - మది విడువక తలచెదనే॥

చ॥ ఎందాక నే వేడుకొందు - ఏమిసేయుదీ వేళయందు।
ఎందుకు జేరితి నిను - చేపట్టుమిక నన్ను॥

చ॥ పండ్రెండేండ్లాయెను నేను - బంధిఖానలోనుండి।
నల్లులు దోమలచేత - నలుగుచున్నది దేహము॥

చ॥ చైత్రవైశాఖామిలిప్పుడు - చెప్పతరముకాదు।
ఎంతో తహశీలుసేయ నాకు - జామీనే నా యెవ్వరులేరు॥

చ॥ తానీషాగారు వచ్చి - తహశీలు చేసెదరు।
కాసులు పంపించి నను - కరుణచేసి విడిపించు॥

చ॥ నే నొక్కడను మీకు - సుంత నాపైన నెనరులేదు।
మా తల్లి సీతమ్మకైనా - మనవి చెప్పకెటుపోతివో॥

చ॥ వంటరిగానున్న నింటి - దగ్గర యెవ్వరు జంటతో।
సీతా రామ లక్ష్మణులు - వెంటనే కూడివచ్చి॥

చ॥ వేమారు శ్రీ భద్రాచల రామస్వామి మీరిప్పుడు।
రామదాసుని చేపట్టి రక్షింపకయున్నా॥

130) తమ్ముడు తా విల్లమ్ములు దాల్చి - నాదనామక్రియ - ఆది

ప॥ తమ్ముడు తా విల్లమ్ములు దాల్చి। గమ్మిదయను ఇరుప్రక్కల జేరి।
నెమ్మి నీకు నిక నేల భయమ్మని। నమ్మిక లిచ్చిన నలినాక్షా॥

చ॥ తంటసేయకుము రామదాసుని। జంటబాయకను వెంటనంటి యే-।
వేళనుకృపతో విడువక గాచితి। కంటికి రెప్పవలె కన్నయ్యా॥

131) అబ్బబ్బ దెబ్బలకు నోర్వలేనురా - అసావేరి - ఆది

ప॥ అబ్బబ్బ దెబ్బలకు నోర్వలేనురా। జబ్బుసేయకు రా తబ్బిబ్బాయెను రా॥

చ॥ అట్టె నిను పూజించిన చేతులనిదిగో। కట్టెబెట్టి కొట్టి రెటు తాళుదునయ్య॥
ప॥ రట్టు తీర్చేవేళ గట్టిగా ఏపునను। చెట్టబట్టేలుకో పట్టాభిరామ॥
చ॥ శరణాగతాత్రాణ బిరుదాంకితుడవుగాన। శరధి బంధించిన శౌర్య మేమాయె రా॥
చ॥ పరంధామ నీ పాదములాన వినరా। పరులకొక్క కాసు నే నివ్వలేదురా॥
చ॥ భద్రాద్రి శ్రీరామ నీ నామమెప్పుడు। ప్రేమతో భజియించు రామదాసునేలు॥

132) అబ్బబ్బ రామనామం అత్యద్భుతము - ధన్యాసి - ఆది

ప॥ అబ్బబ్బ రామనామం అత్యద్భుతము।
గొబ్బున నే భాగ్యశాలి కబ్బునో రామనామ మది॥
చ॥ సారములేని సంసార - సాగరమీదే రామనామం।
పారదోలు మున్నూటరువది భవరోగములన్నీ॥
చ॥ చేరి పంచేంద్రియములన్ని - చేరనియ్యదు రామ నామం।
ఘోరమైన యమదూతల - గొట్టెడిది రామనామం॥
చ॥ దిన దినము జిహ్వకింపై తీయగనుండు రామనామం।
ధన కనకవస్తువులు - దయచేయు రామనామం॥
చ॥ ముక్కంటి సతికి శాశ్వత - కీర్తి నిచ్చే రామనామం।
ఎక్కువై వాల్మీకి ఋషికి - ఎప్పుడనుష్ఠాన నామం॥
చ॥ కామక్రోధ లోభమోహ - గర్వంబణచు రామనామం।
స్వామి భద్రగిరీశుని - సద్గతి శ్రీరామనామం॥
చ॥ నీతితో పిలచినను - నిత్యమోక్ష పదవి నామం।
రామదాసునేలిన శ్రీ - రామచంద్రుని నామం॥

133) కలయె గోపాలం కస్తూరి - సావేరి - ఆది

ప॥ కలయె గోపాలం కస్తూరి - తిలకం సుఫాలం గోపాలం॥
చ॥ కుండల రుచిర కపోలం జలజ సన్నిభ కాంతి కాంతం।
జగన్నాథపుర నిశాంతం కలయ గోపాలం॥
చ॥ అనుపమ రూపం మహిత - మణి కనక కలాపం గోపాలం।
విగత గోప వనితాను తాపం - ముని మనోజ తరణిం।
వనజసన్నిభ చరణం॥
చ॥ అమితద్విజాతం కరాంబుజం - నవనీత గోపాలం।
కమల భవ భవమునిగీతం - వివిధ కుసుమాలంకారం।
విమల బృందావన విహారం॥
చ॥ భాసిత ధామం భద్రాద్రి - నివాస నిదానం శ్రీరామం।
దివ్యానంద భాసురగానం - రాసకేళి విరాజమానం।
రామదాస స్తుతి నిదానం॥

134) రామచంద్రాయ జనక రాజజా - నవరోజు - తిశ్ర ఏక - తాళమ్

ప॥ రామచంద్రాయ జనక రాజజా మనోహరాయ। మామకాభీష్టదాయ మహిత మంగళం॥
చ॥ కోసలేశాయ మందహాసదాసపోషణాయ। వాసవాది వినుత సర్వరాయ మంగళం॥
చ॥ చారుమేఘ రూపాయ చందనాది చర్చితాయ। హారకటక శోభితాయ భూరి మంగళం॥
చ॥ లలితరత్న మండలాయ తులసి వనమాలికాయ। జలజ సదృశ దేహాయ చారు మంగళం॥
చ॥ దేవకీ సుపుత్రాయ దేవ దేవోత్తమాయ। భావజ గురువరాయ భవ్య మంగళం॥
చ॥ పుండరీకాక్షాయ పూర్ణచంద్ర వదనాయ। అండజ వాహనాయ అతుల మంగళం॥
చ॥ విమల రూపాయ వివిధ వేదాంత వేద్యాయ। సుముఖ చిత్త కామితాయ శుభద మంగళం॥
చ॥ రామదాసాయ మృదుల హృదయ కమల నివాసాయ। స్వామి భద్రగిరివరాయ సర్వ మంగళం॥